E-mail:prajamantalu@gmail.com
www.prajamantalu.com
# ప్రజా మంటలు
తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి : 4 సంచిక : 114
పేజీలు - 8 వెల - రూ 5 : 00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
మంగళవారం 17, అక్టోబర్-2023
Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## గాంధీ భవన్‌కు తాకిన అసమ్మతి సెగలు



3లో..

# ప్రజలు ఏమాత్రం ఏమరపాటు పడొద్దు





- అధికారంలోకి వస్తే పాత పథకాలు కొనసాగుతాయి
- కొత్త పథకాలు అమలు చేస్తామని హామీ ఇస్తున్నా
- కాంగ్రెస్‌తో మళ్లీ దళారుల రాజ్యమే
- కాంగ్రెస్ అరాచక శక్తులను పెంచి పోషించింది
- రైతుల భూమి మీద రైతులకే హక్కు ఉండాలనే ధరణి పోర్టల్
- భువనగిరి జిల్లా ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

యాదాద్రి భువనగిరి,అక్టోబర్16 : కాంగ్రెస్‌తో ప్రమాదం పొంచి ఉందని.. ప్రజలు ఏమాత్రం ఏమరపాటు వహించినా మళ్లీ దళారుల రాజ్యం వస్తుందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హెచ్చరించారు. అభివృద్ధి కొనసాగాలంటే.. మళ్లీ తమ ప్రభుత్వమే రావాల్సిన అవసరం ఉందన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తే పాత పథకాలు కొనసాగిస్తూనే.. కొత్త పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాకుంటే.. భువనగిరి జిల్లా అయి ఉండేది కాదన్నారు. భువనగిరిలో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచక శక్తులను పెంచి పోషించిందని ఆరోపించారు. రైతుల భూమి మీద రైతులకే హక్కు ఉండాలని ధరణి పోర్టల్ తెచ్చామని తెలిపారు. ఈ క్రమంలోనే గతంలో రైతుల భూమిపై దశల వారీగా 10 మంది అధికారులకు పెత్తనం ఉండేదన్న సీఎం.. ధరణి తెచ్చి అందరి పెత్తనం తీసేశామని స్పష్టం చేశారు. భూమిపై రైతులకే అధికారం ఇచ్చామని.. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కౌలు రైతులు, వీఆర్‌వోల బెడద మళ్లీ వస్తుందని చెప్పారు. ధరణి తీసేస్తే.. పెద్ద ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులకు 24 గంటల కరెంట్ వద్దని కాంగ్రెస్ నేతలు అంటున్నారని కేసీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే.. ధరణి పోయి మళ్లీ దళారుల రాజ్యం వస్తుందని ఆరోపించారు. మరోవైపు.. భువనగిరిని కూడా ఐటీ హబ్‌గా చేయాలని కేటీఆర్‌కు చెప్పానని కేసీఆర్ తెలిపారు. బీఆర్ఎస్ మళ్లీ గెలిస్తే భువనగిరిలో ఐటీ పార్కులు ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేసేలాబీఆర్ఎస్ మేనిఫెస్టో రూపొందించామన్న సీఎం.. పాత పథకాలు కొనసాగిస్తూనే కొత్త

మిగతా 3లో..

## సంపద సృష్టించడం.. ప్రజలకు పంచడం



2లో..

- తెలంగాణ అభివృద్ధికి ఇదే కారణం
- బిఆర్ఎస్ మేనిఫెస్టోతో విపక్షాల్లో వణుకు
- బిజెపికి అన్ని సీట్లలో డిపాజిట్లు గల్లంతు
- ఎమ్మెల్సీ కవిత వెల్లడి

## బీఆర్ఎస్ విశ్వాసం కోల్పోయింది

- బీజేపీ అధికారంలోకి వస్తే 6 నెలలకో జాబ్ క్యాలెండర్
- తెలంగాణ కోసం పార్లమెంటులో గర్జించిన వ్యక్తి సుష్మా స్వరాజ్
- హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్

3లో..

## కామారెడ్డిలో గల్ఫ్ కుటుంబాల మూకుమ్మడి నామినేషన్లు

- దుబాయి వేదికగా ఒక్కటైన తెలంగాణ గల్ఫ్ సంఘాలు
- షార్జా, అజ్మాన్ లలో గల్ఫ్ సంఘాల ప్రతినిధులు, గల్ఫ్ కార్మికుల ఆత్మీయ సమ్మేళనం

(రామ కిష్టయ్య సంగన భట్ల)



ధర్మపురి అక్టోబర్ 16 (ప్రజా మంటలు) : దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న గల్ఫ్ కార్మికుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని శనివారం రాత్రి యూఏఈ దేశంలోని షార్జాలో జరిగిన తెలంగాణ గల్ఫ్ ప్రవాసీ సంఘాల ప్రతినిధుల సమావేశం అభిప్రాయపడింది. గల్ఫ్ కార్మికుల సమస్యలు, పరిష్కారాల విషయంలో అన్ని రాజకీయ పార్టీలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గల్ఫ్ లో ఉన్న కార్మికులు, గల్ఫ్ నుంచి వాపస్ వచ్చి గ్రామాల్లో స్థిరపడ్డ వారు, గల్ఫ్ ప్రవాసుల కుటుంబ సభ్యులు ఒక రాజకీయ నిర్ణయం తీసుకోవాలని సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు అన్నారు. సౌదీ అరేబియా నుంచి ఇద్దరు, ఓమాన్ నుంచి ఇద్దరు, తెలంగాణ నుంచి ముగ్గురు ప్రతినిధులు, యూఏఈ లోని వివిధ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. అజ్మాన్ లోని ఇండియన్ అసోసియేషన్ సమావేశ మందిరంలో ఆదివారం సాయంత్రం గల్ఫ్ కార్మికులతో ఆత్మీయ సమ్మేళనం జరిగింది. గల్ఫ్ ప్రవాసుల సంక్షేమమే లక్ష్యంగా అన్ని గల్ఫ్ సంఘాలు ఒక్కతాటిపైకి రావాలని సమ్మేళనం అభిప్రాయపడింది. గల్ఫ్ బాధిత కుటుంబాలు, గల్ఫ్ మృతుల కుటుంబ సభ్యులతో కామారెడ్డి

మిగతా 3లో..

# కేసీఆర్‌ను తిడితే ఓట్లు రావు

- ఇది ప్రతిపక్షాలు గుర్తు పెట్టుకోవాలి
- రాష్ట్రంలో 50 సంవత్సరాల్లో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఎక్కడ?
- 9 ఏళ్లలో సీఎం కేసీఆర్ చేసిచూపించారు
- సిరిసిల్ల జిల్లా పర్యటనలో మంత్రి కేటీఆర్



రాజన్న సిరిసిల్ల జిల్లా,అక్టోబర్16 : రాష్ట్రంలో 50 సంవత్సరాల్లో కాంగ్రెస్ పార్టీ చేయని అభివృద్ధిని.. సీఎం కేసీఆర్.. 9 ఏళ్లలో చేసి చూపించారని కేటీఆర్ పేర్కొన్నారు. రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మీ, ఆసరా పింఛన్ వంటి కార్యక్రమాలు రూపొందించి.. బీఆర్ఎస్ దేశానికే దిక్సూచిగా నిలిచిందని కేటీఆర్ వివరించారు. తెలంగాణ అస్తిత్వానికి చిహ్నంగా.. ఈ కార్యాలయాలు నిలుస్తాయని కేటీఆర్ పేర్కొన్నారు. కార్యకర్తల భరోసా కోసం అన్ని జిల్లాల్లో వీటిని నిర్మించుకోవడం జరుగుతుందని.. రాబోయే రోజుల్లో నియోజకవర్గ స్థాయిలోనూ కార్యాలయాలను నిర్మిస్తామని తెలిపారు. 50 ఏళ్లలో కాంగ్రెస్ వాళ్లు చేయని అభివృద్ధిని.. ముఖ్యమంత్రి కేసీఆర్ 9 సంవత్సరాలతో చేసి చూపించారని కేటీఆర్ పేర్కొన్నారు. రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మీ, ఆసరా పింఛన్ వంటి కార్యక్రమాలను రూపొందించింది సీఎం మాత్రమేనని

మిగతా 3లో..


## భారీగా బంగారం, వెండి ఆభరణాల పట్టివేత

- 27.540 కిలోల బంగాం.. 15.650 కిలోల వెండి వస్తువులు స్వాధీనం

## ప్రజానాడి



# ఎన్నికల వేళ.. అధికారుల ముమ్మర తనిఖీ



- మియాపూర్?లో 17 కిలోల బంగారం పట్టివేత
- కవాడిగూడలో 2.09 కోట్ల నగదు స్వాధీనం

హైదరాబాద్,అక్టోబర్16 : తెలంగాణలో ఎన్నికల కోడ్ నేపథ్యంలో.. పోలీసులు నిర్వహిస్తున్న తనిఖీల్లో భారీగా మొత్తంలో బంగారం, నగదు పట్టుబడుతున్నాయి. నిన్న రాత్రి మియా పూర్‌లో 17 కిలోల బంగారం, 17 కిలోల వెండి ఆభరణాలు పట్టుబడ్డాయి. గాంధీనగర్? కవాడిగూడలో 2.09 కోట్ల నగదు పట్టుబడింది. వీటన్నింటిన ఆదాయశాఖ అధికారులకు అప్పగించినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఎలాంటి సంబంధిత రశీదులు లేకుండా తరలిస్తున్న.. 17 కేజీల బంగారు ఆభరణాలు, 17 కిలోల వెండి ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటిని తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అలాగే ఈ రోజు ఉదయం మియాపూర్? చౌరస్తాలో జరిపిన తనిఖీలో రూ.14 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. జప్తు చేసిన సొమ్మునంతా ఆదాయశాఖకు అప్పగించినట్లు మియాపూర్? పోలీస్ అధికారులు పేర్కొన్నారు.నగరంలోపోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో.. హైదరాబాద్ గాంధీనగర్?లో 2 కోట్ల 9 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. కవాడిగూడ ఎన్టీపీసీ వద్ద.. నార్త్?జోన్ టాస్క్ ఫోర్స్, గాంధీనగర్ పోలీసులు సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో టీఎస్ 09 ఎస్?క్యూ 8507 ఒక కారుతో పాటు.. టీఎస్ 09 ఎస్‌జీ 3942 నెంబర్


మిగతా 3లో..

## వేముల వీరేశం రాకతో కాంగ్రెస్ పార్టీకి బలం చేకూరింది

కేసీఆర్ లా మాకు పిట్టకథలు చెప్పలేం

కేసీఆర్ కు మస్తి ఎక్కి కాంగ్రెస్ పార్టీ నీ అంటున్నడు

ఎంపీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి విమర్శలు



నల్లగొండ,అక్టోబర్16 : నల్లగొండ జిల్లా నార్కట్ పల్లిలోని హొటల్ వివేరాలో ఎంపీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సమక్షంలో 200 మంది బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. వేముల వీరేశం రాకతో కాంగ్రెస్ పార్టీ కి బలం చేకూరిందన్నారు. కేసీఆర్ లాగా మాకు పిట్టకథలు చెప్పి ప్రజలను మాయ చేయరాదని, సోనియా గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంను ఇచ్చిందన్నారు. కేసీఆర్ కు మస్తి ఎక్కి కాంగ్రెస్ పార్టీ నీ బేకర్ పార్టీ అంటుందని, 45 రోజుల తర్వాత ప్రగతి భవన్ ఖాళీ చేయాలి కేసీఆర్ అంటూ వెంకట్ రెడ్డి వ్యాఖ్యానించారు. అంతేకాకుండా.. మహిళా ప్రజాప్రతినిధులను ఇబ్బందులకు గురి చేశాడు నకిరేకల్ ఎమ్మెల్యే లింగయ్య అని, ఒక్క ఓటుకు 5 వేలు డబ్బులు ఇస్తారు బీఆర్ఎస్ పార్టీ నాయకులు వారు ఇచ్చిన డబ్బులు తీసుకోనీ ఓటు మాత్రం కాంగ్రెస్ పార్టీ కే వేయాలని వెంకట్‌రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో 70 సీట్లలో గెలిచి, ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని కోమటిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాబోయే సెకండ్ లిస్ట్ లోనూ బీసీలకు పెద్దపీట వేస్తామని, కేసీఆర్ కంటే 4 సీట్లు ఎక్కువే ఇస్తామన్నారు. టికెట్లు రానోళ్లు నిరాశ చెందవద్దు. అందరి ఉమ్మడి లక్ష్యం తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే. అందుకోసం అందరూ కలసికట్టుగా పని చేయాలి అని పిలుపునిచ్చారు. కష్టపడి జెండాలు మోసిన అందరికీ పదవులు దక్కుతాయన్నారు.

## ప్రజాహిత పాలన కాంగ్రెస్ పార్టీకే సాధ్యం

- డీసీసీ అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్



ధర్మపురి అక్టోబర్ 16 (ప్రజా మంటలు) : ప్రజాహిత పాలన కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని కరీంనగర్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, ప్రస్తుత జగిత్యాల డీసీసీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం ధర్మపురి మండలం దొంతాపూర్, మగ్గిడి, ఎడపెల్లి గ్రామాల్లో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆద్వర్యంలో ఈ సందర్భంగా ఎడపెల్లి గ్రామానికి చెందిన 50 మందికి పైగా యువత లక్ష్మణ్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం మండల నాయకులతో కలిసి ప్రతి ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడు తూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 5వందలకే సిలిండర్,రైతులకి క్వింటాలుకు అదనంగా 500 రూపాయల సహాయం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పరిధి పెంపు,ప్రతి మహిళకు చేయూత కింద 4వేల రూపాయల ఆర్థిక సహాయం, రేషన్ కార్డులను పంపిణీ నిరంతరంగా కొనసాగింపు,ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ,ఇల్లు కట్టుకుంటే 5 లక్షల సహాయం, నూతనంగా వివాహం చేసుకున్న వారికి తులం బంగారంతో పాటు ఆర్థిక సహాయం వంటి ఎన్నో కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే

మిగతా 3లో..

# అసైన్డ్ భూములను కొల్లగొట్టే కుట్ర!

అరచేతిలో వైకుంఠం అంటే ఇదే..ఓటర్లను ఏమార్చడమెలా అన్నది పార్టీలు బాగా వంటబట్టించుకున్నాయి. కాంగ్రెస్ ఒకటి చేస్తానంటే..నేను రెండు చేస్తానని బిఆర్ఎస్ ప్రకటన చేసింది. రేపు బిజెపి మరో మూడు ప్రకటిస్తుంది. గమ్మత్తేంటంటే అన్నీ కూడా తాయిలాలే తప్ప బలమైన పనులేవీ లేవు. కాంగ్రెస్, బిఆర్ఎస్ మేనిఫెస్టోలు చూస్తూ వీరు అధికారం కోసం తెలంగాణను అమ్మడానికి కూడా వెనకాడరని అర్థం అయ్యింది.పంపకాలే ప్రజా సమస్యలుగా గుర్తించిన మహానేతలు మన నాయకులు. ఒకరిని మించి ఒకరు ప్రజలకు డబ్బులు పందేరం చేయడంలో పోటీ పడేలా హామీలు గుప్పించాలి. తాజాగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అదిరిపోయే మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈసారి ఎన్నికల్లో పోటీ హోరాహోరీ ఉంటుందని సర్వేలు చెబుతున్న సమయంలో కేసీఆర్ మరోసారి సంక్షేమ పథకాలే లక్ష్యంగా మేనిఫెస్టోతో ఓటర్ల ముందుకు వెళ్లనున్నట్లు ప్రకటించారు. ఇప్పటికి రెండుసార్లు విజయం సాధించి అధికారం చేపట్టి కేసీఆర్ హ్యాట్రిక్ లక్ష్యంగా సంక్షేమ మేనిఫెస్టును రూపొందించారని అర్థం చేసుకోవచ్చు. ఎలా అయితే ప్రజలను బుట్టలో వేసుకోవచ్చన్నది ఆయన చాలా రోజులుగా దీనిపై కసరత్తు చేసినట్టు తెలుస్తోంది. ప్రగతిభవన్ వీడకుండా ఇన్నాళ్లూ ఊరిస్తూ వచ్చారు. అద్భుతమైన మేనిఫెస్టో తీసుకుని వస్తామని కాచుకోండని..కెటిఆర్, హరీష్ రావులు ప్రకటిస్తూ వచ్చారు. చివరకు కాంగ్రెస్‌ను మించిన హామీలను గుప్పించారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో విజయవంతంగా అమలు అవుతున్న పథకాలను బేరీజు వేసుకుని అమలు సాధ్యమయ్యే పథకాలను తీసుకొచ్చామని ప్రకటించారు. ఇప్పటికే రెండు విడతలుగా కాంగ్రెస్ తన మేనిఫెస్టోలోని కొన్ని అంశాలను ప్రకటించింది. వాటిపై విస్తృతంగా ప్రచారం చేస్తోంది. ఆ పథకాలు జనాల్లోకి బాగానే చేరుకున్నాయి. అందుకే దానికి దీటుగా ఉండేలా కేసీఆర్ తన మార్క్ మేనిఫెస్టోను విడుదల చేశారు. మొదటిసారి తెలంగాణ పునర్‌నిర్మాణం పేరుతో అధికారం చేపట్టిన కేసీఆర్, రెండోసారి అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలను ప్రకటించారు. ఇప్పుడు మూడోసారి అదే పంథాను అనురిస్తున్నారు. ఇందులో తాజాగా మరో దారుణ విషయం ప్రకటించారు. అసైన్డ్ భూముల అమ్మకాలను తెలరపైకి తెచ్చారు. అసైన్డ్ భూములపై ఉన్న ఆంక్షలను ఎత్తేస్తామని నిర్లజ్జగా ప్రకటించారు. నిజానికి అసైన్డ్ భూముల లక్ష్యాన్ని దెబ్బతీసేలా ప్రకటన చేశారు. ఇంతకాలం దళితులకు ఇచ్చిన భూములు వారు వ్యవసాయం చేసుకుని బతకాలని ఉద్దేశించారు. ఇప్పుడా లక్ష్యం దెబ్బతీసే ప్రయత్నం లో కెసిఆర్ అడుగు వేశారు.అసైన్డ్ భూములపై ఆంక్షలు ఎత్తివేత అన్నదాని వెనక పెద్ద కుట్ర దాగి ఉంది. ఇప్పుడు ఆ భూముల కోసం గద్దల్లా రియల్టర్లు కాచుకుని ఉన్నారు. ఇప్పటికే వేల ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయి. ఈ క్రమంలో రియల్టర్లకు మేలు చేసే లక్ష్యంతో అసైన్డ్ భూముల విషయంలో వెసులుబాటు కల్పించాలన్న ఆలోచన చేశారు. కొన్ని చోట్ల రాళ్లు గుట్టలు ఉన్నా ఆ భూములకు కోట్ల రూపాయల డిమాండ్ ఉందని కెసిఆర్ స్వయంగా చెప్పడమే ఇందుకు నిరద్శనం. అలాంటి భూములు అమ్ముకుని మరోచోట పదెకరాల వరకు కొనుక్కోవాలి. కానీ తమకు అలాంటి సదుపాయం లేదని, దాన్ని రిలీవ్ చేయాలని దళిత సోదరులు కోరుతున్నారు. ప్రజాప్రతినిధులతో మాట్లాడి దళితులకు హక్కులు కల్పించే ప్రయత్నం చేస్తాం. మామూలు పట్టాదారుల్లా హక్కులు కల్పిస్తామని ప్రకటించారు. దీనివెనక ఉన్న కుట్రలను ప్రజలు గుర్తించాలి. రాష్ట్రంలో భూముల ధరలను సాకుగా చూపి..పెత్తందార్లకు వాటిని కట్టబెట్టే ప్రయత్నాలకు తెరతీసారు. వీటితో పాటే అన్యాక్రాంతం అయిన దేవాలయ భూములను కూడా ఇక అమ్మకాలకు పెట్టినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. రాష్ట్రంలో దళితులకు దళిత బంధు ప్రకటించి వారిలో ఆశలు రేపారు. ఇప్పుడు అసైన్డ్ భూముల అమ్మకాలకు అడ్డురామని చెప్పారు. ఇప్పుడు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లో అమలు చేస్తామని కూడా కేసీఆర్ ప్రకటించారు. బీమా పథకాలు, కళ్యాణలక్ష్మి మొత్తాన్ని పెంచడం, పెన్షన్లు పెంచడం, రైతుబంధు మొత్తం పెంచడం వంటివి తప్ప కొత్తగా చేసేదేమిటో అర్థం కాదు. ఇకపోతే ఇప్పటికే కిలో రూపాయి బియ్యం పథకం పక్కదారి పట్టి ప్రజలపై భారం పడుతోంది. ప్రజలు కట్టిన పన్నులతో కేవలం కిలో రూపాయికే బియ్యం అందిస్తున్నారు. ఇప్పుడు మార్కెట్లో 50లకు అమ్ముతున్న సన్నబియ్యాన్ని అందిస్తామని చెప్పడం ద్వారా మరింత దుబారాకు తెరతీసే ప్రయత్నాలు చేపట్టారు. దానికి అన్నపూర్ణ అన్న పేరు పెట్టారు. వచ్చే ఏప్రిల్ నుంచి తెలంగాణ అన్నపూర్ణ పథకం కింద సన్న బియ్యం ఇస్తామని ప్రకటించారు. ఈ పేరుతో కిలో బియ్యం పథకం మరింత భారం కావడంతో పాటు, మరిన్ని అక్రమాలకు తెరతీస్తుందనడంలో సందేహం లేదు. ఇకపోతే 400కే సిలిండర్లు, డబుల్ ఇళ్లు, ఆసరా పెన్షన్లు ఇలా అన్నీ కలిపి తడిసి మోపెడు కావడం ఖాయం. ఇప్పటికే తెలంగాణ బొక్కసం బోర్లా పడింది. జీతాలు కూడా టైమ్‌కు ఇవ్వడం లేదు. ఈ పథకాలు వస్తే ఇక అడుక్కోవడం తప్ప చేసేదేమీ లేదు. కాంగ్రెస్‌ను తిడుతూ అవే పథకాలను ప్రకటించడం దౌర్భాగ్యం కాక మరోటి కాదు. చివరకు అసైన్డ్ భూములను అమ్మే స్థితికి ప్రభుత్వం వచ్చింది. రైతు బంధు పథకం ఇప్పుడున్న పదివేలను పదహారు వేలకు పెంచుకుంటూ పోతామన్నారు. 12 వేల నుంచి మొదలు పెట్టి 16 వేలకు తీసుకెళ్తామన్నారు. అందులో దుబారాను అరికట్టే ప్రయత్నం చేయాలన్న తపన ఎక్కడా కనబడ లేదు. బియ్యం పథకం, ఉచిత విద్యుత్ పథకం, పెన్షన్లు, అసైన్డ్ భూముల అమ్మకంలో ఉన్న అవినీతిని అరికట్టకుండా వాటికి అండగా నిలిచేలా చేస్తున్న పథకాల అమలుతీరు బిఆర్ఎస్ బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట. అర్హులైన ప్రజలకు నాలుగు వందలకే గ్యాస్ సిలిండర్. అక్రిడేటెడ్ జర్నలిస్టులకు సైతం నాలుగు వందలకే గ్యాస్ సిలిండర్ అందించాలని నిర్ణయం ప్రకటించారు.

# అసమాన కలం యోధుడు షహీద్ షోయబుల్లా ఖాన్

### అక్టోబర్ 17...షోయబ్ ఉల్లాఖాన్ జన్మదినం



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

పెన్నును గన్నుగా మార్చి, అక్షరాలను బుల్లెట్లుగా ప్రయోగించి, నాటి నిరంకుశ నిజాం పాలనకు వ్యతిరేకంగా రాజీలేని రచనలతో నిజాం ప్రభుత్వానికి నిద్దుర పట్టనీయకుండా వణికించిన షోయబ్ ఉల్లా ఖాన్ అక్షర వీరుడు. ప్రజల కోసం కలం పట్టి ప్రాణాలను తృణప్రాయంగా వదలిన ధీరుడు. పాత్రికేయ వృత్తికే వన్నె తెచ్చిన నిజాయితీ పరుడు. తన రచనలతో తెలంగాణ పాత్రికేయ చరిత్రలో సుస్థిర స్థానం పొందిన కలం యోధుడు. లక్ష్య సాధనలో ప్రాణ త్యాగం చేసిన అమరుడు. నిఖార్సైన వాడి వేడితో కూడిన తన రచనల ద్వారా నిజాం ప్రభుత్వ విధానాలను, రజాకార్ల దుశ్చర్యలను ఎండగట్టిన నిబద్ధత కలిగిన పాత్రికేయుడు. తన స్వేచ్ఛా రచన జీవితానికి చరమగీతం పాడుతుందని తెలిసినా వెనుకంజ వేయని మేరు నగ ధీరుడు. అపూర్వ త్యాగ ధనుడు.

షోయబ్ ఉల్లాఖాన్ 1920, అక్టోబరు 17 న ఖమ్మం జిల్లా సుబ్రవేడులో జన్మించాడు. తండ్రి హబీబుల్లా ఖాన్. తల్లి లాయహున్నీసా బేగం. వారి కుటుంబం ఉత్తర ప్రదేశ్ నుంచి నిజాం ప్రాంతానికి వలస వచ్చి ఇక్కడ స్థిరపడింది. షోయబ్ ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి బిఎ, జర్నలిజం డిగ్రీ పూర్తి చేశాడు. బొంబాయిలో ఇంటర్మీడియట్ గ్రేడ్ డ్రాయింగ్ పరీక్ష కూడా ఉత్తీర్ణుడైనాడు. తన కుమారునిలో గాంధీ మహాత్ముని పోలికలున్నాయని భావించి హబీబుల్లాఖాన్... 'షోయబుల్లా గాంధీ' అని ముద్దుగా పిలుచుకునే వాడు. గాంధీ లాగానే షోయబ్ కూడా తాను నమ్మిన మార్గంలో ప్రయాణించడంలో నిబద్ధతను, మొండితనాన్ని ప్రదర్శించాడు. తెలంగాణ అగ్నిగోళంలా మండుతున్న కాలమది. నిరంకుశ పాలన, దోపిడీ, దౌర్జన్యాలు సాగదంటూ సామాన్యుడు సమరం సాగిస్తున్న సమయమది. అది పత్రికలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్న కాలం. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తా ప్రచురణ చేయడానికి సాహసించని గడ్డుకాలం.



ఉస్మానియా యూనివర్సిటీలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి, ప్రజాస్వామ్య కాంక్షతో దుర్మార్గ పాలనను ఎదురించే చైతన్యంతో క్యాంపస్ నుంది షోయబుల్లా ఖాన్ బయట కొచ్చాడు. సమ సమాజం కోసం, అణగారిన అమాయక ప్రజల కోసం ఏదో చేయాలన్న తపన బలంగా ఉన్న షోయబ్ జాతీయోద్యమ స్ఫూర్తితో జర్నలిజాన్ని వృత్తిగా ఎంచు కున్నాడు. చిత్తశుద్ధి, అంకితభావం, నిబద్ధత కలిగిన జర్నలిస్ట్ గా జీవితం ప్రారంభించాడు. మొదట షోయబ్ 'తేజ్ 'అనే ఉర్దూ పత్రికలో ఉప సంపాదకుడిగా చేరాడు. నిరంకుశ నిజాం ప్రభుత్వం, ఆయన తాబేదార్లయిన రజాకార్ల దౌర్జన్యాలు, అరాచ కాలను తీవ్ర స్థాయిలో విమర్శిస్తూ వార్తలనే అస్త్రాలను సంధించాడు. ప్రజా సమస్యలపై పాలకులను నిలదీస్తూ ప్రజల్లో చైతన్యం తెచ్చే ప్రయత్నం చేశాడు. చివరకు 'తేజ్' పత్రికను నిషేధించారు. కణకణ మండుతున్న నిప్పుకణికల్లాంటి షోయబుల్లాఖాన్ అక్షరాలకు ప్రచురణ అవకాశం అప్పటికే ముందుముల నర్సింగ రావు నిర్వహణ లోని రయ్యత్ పత్రిక కల్పించింది. ఆయన స్వతంత్ర భావ ప్రకటనలకు ఆ పత్రిక వేదిక అయింది. కొంత కాలానికి నిజాం ప్రభుత్వం 'రయ్యత్' పత్రికను మూసి వేయించింది. నిజాం దౌర్జన్యాన్ని ఎదిరించడానికి సొంత పత్రిక ఉంటేనే మంచిదను కున్నాడు షోయబుల్లా ఖాన్. మాజీ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణా రావు సహాయంతో భార్య, తల్లి నగలను అమ్మి ఇమ్రోజ్ ను స్థాపించాడు. 1947 నవంబర్ 17న మొదటి సంచిక వెలువడింది. బూర్గుల రామకృష్ణారావు ఇంట్లో ఇమ్రోజ్ ఆఫీస్ ఉండేది. ఉర్దూలో ఇమ్రోజ్ అంటే ఈ రోజు. పాలక వర్గాల దౌర్జన్యాలను, దోపిడీని చీల్చి చెండాడాడు. 'ఇమ్రోజ్' దిన పత్రిక తొలి సంచిక 1947 నవంబరు 17 వ తేదీన వెలువ డింది. నిజాం సంస్థానాన్ని ఇండియన్ యూనియన్ లో విలీనం చేయాల్సిందేనని ఖరాఖండిగా చెబుతూ సంపాదకీయాలు రాశాడు. విశాల దేశ ప్రయోజనాల దృష్ట్యా విలీనం తప్పనిసరి అని పేర్కొన్నాడు. పదునైన విమర్శనాస్త్రాలు సంధించాడు.

ఎక్కడ ఏ మూలన నిజాం ఏలుబడిలో ఆగడాలు చెలరేగుతున్నా, ఎక్కడ ఆర్మీ క్యాంప్స్ ఉన్నా వాటి గురించి నిర్భయంగా రాసేవాడు. హైదరాబాద్ ఇండియాలో విలీనం కావాల్సిందేనని తన రాతలతో స్పష్టం చేసేవాడు. నిజాంకు వ్యతిరేకంగా ఉన్న ముస్లిం విద్యావంతుల అభిప్రాయాలను ప్రచురించే వాడు. నిజాం మొండి తనానికి, రజాకార్ల ఉన్మాదానికి ఎక్కువ బలవుతోంది పేద ముస్లిం కుటుంబాలు, యువకులేనని ఎన్నో సార్లు ఆవేదన చెందాడు. రచనల ద్వారా బహిర్గతం చేశాడు.

కమ్యూనిస్టులు, ఆర్యసమాజ్ వారు, విద్యార్థులు, యూత్ లీగ్ ఎవరు పోరాటాలు చేసినా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వార్తలన్నీ ప్రముఖంగా ప్రచురించాడు. హైదరాబాద్ ఇండియాలో విలీనం కావడమనేది షోయబుల్లా ఖాన్ కల. లక్ష్యం. దాని కోసం ఆత్మార్పణ కైనా సిద్ద పడ్డాడు. నడి రోడ్డు మీద ప్రాణాలను బలి పెట్టాడు. రజాకార్ల నాయకుడు ఖాసీం రజ్వీ 1948 ఆగష్టు 19 సభలో షోయబ్ చేతులు నరికి వేస్తామని బహిరంగం గానే హెచ్చరించాడు.

1948 అగష్టు 21న.. కాచిగూడ లోని రైల్వే స్టేషన్ రోడ్ లో ఇమ్రోజ్ ఆఫీసులో పని పూర్తి చేసుకుని అర్థ రాత్రి బావమరిది ఇస్మాయిల్ ఖాన్ తో కలిసి ఇంటికి బయలు దేరిన షోయబుల్లాను ఒక్కసారిగా పదిమంది దుండగులు చుట్టుముట్టి ఆయన వార్తలు రాసే కుడి అర చేతిని ముష్కరులు నిర్దాక్షిణ్యంగా నరికి వేశారు. అడ్డుకో బోయిన ఇస్మాయిల్ నూ తీవ్రంగా గాయ పరిచి గానీ వదల్లేదు. నెత్తిటి మడుగులో కొట్టుమిట్టాడిన షోయబుల్లాను ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా 1948 ఆగస్టు 22 న తెల్లవారు జామున షోయబ్ తుది శ్వాస విడిచాడు. నిజాం సర్కార్ షోయబ్ అంతిమ యాత్రను నిషేధించింది. అంతిమ యాత్ర పోలీసు బందూకుల మధ్య జరిగింది. గోషామహల్ మాలకుంట శ్మశాన వాటికలో ఆయన ఖననం జరిగింది.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

**'ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుట కు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...**

**-ఎడిటర్**

# మార్పు




తెలంగాణాలోని నిజామాబాద్లో ఒక చివర మన కథ జరిగిన ప్రాంతం. నిజామాబాద్ నగరంలో రేడియో స్టేషన్ దగ్గర తక్కువ జాగాలో వందలాది ఇళ్ళు ఉన్నాయి కొత్తగా ఐనవే ఐనా అందరూ కలిసిమెలిసి ఉంటరు.కులాలు, మతాలు ఏవీ పట్టించుకోకుండా ఆనందంగా ఒకరి సమస్యలు మిగతా అందరూ తీర్చగలిగేవే అయితే తప్పక తీరుస్తూ చాలా ప్రేమగా,బాధ్యతగా ఉంటున్నారు.అట్లా ఒక ముస్లిం కరీం కుటుంబం, ఒక వైశ్యుడైన రాజమౌళి కుటుంబం పక్క పక్కనే ఉంటున్నాయి. రాజమౌళికి ఇద్దరు కొడుకులు ఒక అమ్మాయి. కరీం కి ఒక కొడుకు, రెండోసారి బిడ్డ పుట్టగానే నెలలోపే కరీం భార్య చనిపోయింది. ఆ నెల బిడ్డని రాజమౌళి భార్య స్వంత బిడ్డలాగానే పెంచింది. నిజానికి తన ముగ్గురు పిల్లలతో బాటు ముస్లిం పిల్లలు ఇద్దరికీ తిండి విషయంలో ఏ లోటూ రానీయలేదు. అందరూ ఒకే స్కూల్ అవడంతో ఇంకా ఎక్కువ స్నేహం వాళ్ల రెండు కుటుంబాల మధ్య కుదిరింది. అయితే ఎంత కలిసిమెలిసి ఉన్న, కాలనీ వాళ్లు ఐనా వీరిద్దరి కుటుంబాల స్నేహానికి కొద్దిగా సన్నాయినొక్కులు నొక్కుతూనే ఉన్నారు.అంటే కాలనీలో అందరూ అరమరికలు లేకుండ ఉన్నరు. కని అది బయట కనిపిస్తే మాత్రమే.పండగలకి వంటలు ఇచ్చుకునే వరకే. గంటలూ రోజులూ ఒకరిళ్ళల్లో ఒకరు గడిపేటంత మాత్రం కాదు.రాజమౌళికి మనుషులపై ఉన్న మమకారం భార్య కి కూడ ఉండడంతో, ఆ మమకారం మతాన్ని భూతంగా చూడక కరీం పిల్లలని వాళ్ల ఇంట్లో వ్యక్తులలాగానే చూడడం జరిగింది.కాలం చిత్రమైనది. అనుకోనివి జరుగు తుంటాయి. అనుకున్నవి జరగవు. కరీం బిడ్డ రాజమౌళి రెండో కొడుకు ప్రేమలో పడ్డారు. ఇక ఆ విషయం ఆ నోటా ఈ నోటా అందరికీ చేరింది. ఊర్కుంటారా ఇంక.ఒకరి తర్వాత ఒకరు కరీం,రాజమౌళిల కుటుంబాల్ని విసిగించే పనిలో పడ్డారు.ఇట్ల కాదని ఒకరోజు రాజమౌళి, కరీం కుటుంబాలు ఒకదగ్గర కూచొని మాట్లాడుకున్నారు.పి ల్లల ఇష్టాన్ని ఎందుకు కాదనడం. ఇన్ని రోజులు లేని అభ్యంతరం ఇప్పుడు ఎందుకు. చక్కగ ఇద్దరికీ పెళ్లి చేద్దాం. అది కూడా రిజిష్టర్ పెళ్లి చేసి అందరికి పెళ్లి విందు ఇస్తే సరి. పిల్లల సుఖం కన్నా మనకు ఊరివాళ్ళ మాటలు ముఖ్యం కాదు.అని నిర్ణయించుకొన్నారు. అనుకున్నట్టుగానే ఒకరోజు రిజిష్టర్ పెళ్లి చేసి అదే రోజు రాత్రి విందు ఏర్పాటు చేసి, తెలిసిన వాళ్ళు అందరినీ పిలిచారు. అందరూ వచ్చి ఈ రెండు కుటుంబాల నిర్ణయాన్ని స్వాగతించారు. మార్పు ఎక్కడో అవాలనుకుంటాం అందరం. అది మన ఇంటినుంచే అయితే ఎంత బాగుంటుంది.

**డా.భోజన్నగారి అనసూయ**

**నిజామాబాద్ 99898 22494**

# బిఆర్ఎస్ మేనిఫెస్టోపై పెదవివిరుపులు

- **బిఆర్ఎస్ మేనిఫెస్టోపై పెదవివిరుపులు**
- **కెసిఆర్ పథకాలపై కాంగ్రెస్, బిజెపిల విమర్శలు**
- **పరస్పర విమర్శలతో వేడెక్కుతున్న తెలంగాణ**



హైదరాబాద్,అక్టోబర్16 : తెలంగాణలో ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ పొలిటికల్ హీట్ పెరిగి పోతోంది. ఓటర్లను మభ్య పెట్టి ఓట్లు కొల్లగొట్టే యత్నాల్లో నేతలు ముందున్నారు. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించడమే లక్ష్యంగా పార్టీ మేనిఫెస్టోను కేసీఆర్ ప్రకటించారు. గత ఎన్నికల ప్రణాళికలో చెప్పని అంశాలను సైతం అమలు చేసిన ఘనత బీఆర్ఎస్‌దేనని పదేపదే చెప్పుకొచ్చారు. ఇతర రాష్ట్రాలు, వేరే పార్టీల ఎన్నికల హామీలు, వాటి అమలు తీరుతెన్నులను దృష్టిలో పెట్టుకొని.. అన్నివర్గాలను ఆకర్షించేలా మేనిఫెస్టోలో కీలక హామీలిచ్చారు. దీనిపై అప్పుడే విమర్శలు మొదలయ్యాయి. కెసిఆర్ తమ ఆరు ప్రకటనలు కాపీ కొట్టారని కాంగ్రెస్ విమర్శలు చేసింది. బిఆర్ఎస్ అన్నిరంగాల్లో వైఫల్యం చెందిందని బిజెపి విమర్శలకు పదను పెట్టింది. గత 2014, 2018 ఎన్నికలతో పోలిస్తే.. ఈసారి అసెంబ్లీ ఎన్నికలకు 45 రోజుల ముందే కేసీఆర్.. బీఆర్ఎస్ వ్యూహాత్మకంగా మేనిఫెస్టోను ప్రకటించారు. ఒక్క మాటలో చెప్పాలంటే బీఆర్ఎస్ మేనిఫెస్టో నిండా సంక్షేమ పథకాలే ఉన్నాయి. మేనిఫెస్టో ముందుగా ప్రకటించడం, అందులోనూ అన్నీ సంక్షేమ పథకాలు ప్రకటించడంతో కచ్చితంగా హ్యాట్రిక్ కొట్టేస్తారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇవి ఏ మాత్రం అమలులోకి వస్తాయో దేవుడెరుగు కానీ.. హామీలు మాత్రం ఆకర్షించేలా ఉన్నాయనడంలో సందేహం లేదు. గత మేనిఫెస్టోలో లేని వాటిని అమలుచేశాం. గత మేనిఫెస్టోలో చెప్పింది 10 శాతం అయితే.. అమలు చేసింది మాత్రం 100 శాతం అని పదేపదే ఇప్పటికే చెప్పారు. కళ్యాణలక్ష్మి ఎవరూ అడగలేదు. అయినా ఇచ్చాం. దళితబంధు ఎవరూ అడగలేదు. ఇచ్చాం అని చెబుతూ వచ్చారు. అన్నిరంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందుతోంది. రైతుబంధు, దళితబంధును కొనసాగిస్తాం. గిరిజనులకు పోడు పట్టాల కార్యక్రమం కొనసాగుతుంది. గిరిజనులకు మరిన్ని సంక్షేమ పథకాలు తెస్తాం. తండాలు, గోండుగూడెలను పంచాయతీలుగా చేస్తాం. బీసీలకు అమలు చేస్తున్న పథకాలను కొనసాగిస్తాం' అని కేసీఆర్ మేనిఫెస్టోలో తేనె పలుకులు పలికారు. మేనిఫెస్టోను అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే అమలు చేస్తామని కూడా గులాబీ బాస్ ఇచ్చిన హామీ ఓ రకంగా విపక్షాలకు సవాల్ కావచ్చు. అయితే దీనిపై కాంగ్రెస్,బిజెపిలు అప్పుడే హామీలు గుప్పించింది. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను కాపీ కొట్టి సీఎం కేసీఆర్ బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించారని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించగానే కేసీఆర్ తమ అభ్యర్థులకు బీఫారాలు ఇచ్చారు. 115 మంది అభ్యర్థులను ప్రకటించిన కేసీఆర్ 51 మందికే బీఫారాలు ఎందుకిచ్చారని ప్రశ్నించారు.. కాంగ్రెస్ 6 గ్యారెంటీలు చూడగానే సీఎం కేసీఆర్‌కు చలిజ్వరం వచ్చింది. ఇతర పార్టీల మేనిఫోస్టోలను కాపీ కొట్టేందుకే ఆయనకు సమయం సరిపోతోంది. కేసీఆర్ నిరంతరం మద్యం, మైనింగ్, ల్యాండ్ మాఫియా ద్వారా ఎలా సంపాదించాలనే ఆలోచనలు చేస్తుంటారు. కాంగ్రెస్ ప్రకటించిన హామీలనే కేసీఆర్ ఒక్కో వెయ్యి పెంచుతూ కాపీ కొట్టారు. స్వంతంగా ఆలోచన చేసే శక్తిని కేసీఆర్ కోల్పోయారని విమర్శలు చేశారు. కాంగ్రెస్ ప్రకటించిన హామీలు అసాధ్యం అని చెప్పిన కేసీఆర్ ఇప్పుడు మేనిఫెస్టోలో ఎలా పెట్టారన్న లాజిక్ వదిలారు. ఒకప్పుడు కేసీఆర్ అడుగుల్లో ఇతర పార్టీలు నడుస్తాయని అనేవారు. ఆలోచనలు క్షీణించిన కేసీఆర్ ఇప్పుడు కాంగ్రెస్‌ను అనుసరిస్తున్నారని ఎదురుదాడి చేశారు. కాంగ్రెస్‌ను విమర్శించే అర్హతను బిఆర్ఎస్ నేతలు కోల్పోయారు. ఎన్నికల్లో ఓటర్లకు చుక్క మందు పోయకుండా, అణాపైసా పంచకుండా ఎన్నికల్లో కొట్లాడుదామని సీఎం కేసీఆర్‌కు సవాల్ విసిరారు.ఎన్నికల్లో డబ్బు, మద్యం పంపిణీ చేయబోమని ప్రమాణం చేయాలని కూడా రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. బిఆర్ఎస్ మేనిఫెస్టోపై బిజెపి కూడా విమర్శలు అందుకుంది. పాలన చేతగాక, పరీక్షలు నిర్వహించలేక అభాసు పాలైన కెసిఆర్ హామీలు గుప్పించారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. దళితబందు ఎక్కడా సక్రమంగా అందడం లేదన్నారు.

# జిల్లాలో పకడ్బందీగా ఎన్నికల నియమావళి

**రాజకీయ పార్టీలు నిబంధనలు పాటించాల్సిందే**

**నెలాఖరు వరకు ఓటరు నమోదుకు అవకాశం: కలెక్టర్**

గద్వాల,అక్టోబరు16 : జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలను పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా అధికారులు బాధ్యతగా పనిచేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. ఇప్పటికే వారితో సమీక్షించిన ఇసి ఆదేశాల మేరకు దిశానిర్దేశం చేశామని అన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు చేసే ప్రతీ ఖర్చును ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ ఏజెంట్లు కేంద్రాలకు 100 మీటర్ల లోపు ప్రచారం నిర్వహించకూడదన్నారు. నవంబరు 28 సాయంత్రం ఐదు గంటల లోపు ప్రచారం నిలిపివేయాలని ఆదేశించారు. ప్రతీ అభ్యర్థి నామినేషన్ నుంచి ఫలితాలు వచ్చే వరకు ఖర్చు చేసిన వివరాలను 30 రోజుల్లో జిల్లా ఎన్నికల అధికారికి అందించాలని చెప్పారు. లేకపోతే అభ్యర్ది అనర్హుడు అయ్యే అవకాశం ఉందన్నారు. అభ్యర్థులు తాము వినియోగించే వాహనానికి అనుమతి తీసుకోవాలని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ఈ నెల తొమ్మిదిన విడుదలైందని, అప్పటి నుంచి డిసెంబరు ఐదు వరకు రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని తెలిపారు. జిల్లాలో నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం పర్యవేక్షణ చేస్తుంటాయన్నారు. జిల్లా నలుమూలల్లో చెక్‌పోస్ట్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అక్రమంగా డబ్బు, మద్యం సరఫరా, ప్రలోభాలు, బహుమతులు ఇవ్వడం తదితరాలను పకడ్బందీగా నియంత్రించాలని ఆదేశించారు. సి.విజిల్ యాప్ ద్వారా కానీ, 1950 టోల్‌ఫ్రీ నెంబర్ లేదా కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదు వస్తే 15 నిమిషాల్లో సంఘటనా స్థలానికి చేరుకునేలా ఉండాలని సూచించారు. ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో సమస్యను పరిష్కరించాల్సి ఉంటుందని చెప్పారు. లేకపోతే కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు వెళ్తుందని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలకు ఫ్లయింగ్‌స్క్వాడ్ బృందాలు సకాలంలో చేరుకోకపోతే కంట్రోల్‌రూమ్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. జిల్లాలో స్టాటిస్టిక్ సర్వేలెన్సులు చురుకుగా పనిచేయాలని, రూ.50 వేలకు మించి రవాణా చేస్తున్నట్లు గుర్తిస్తే, ఎలాంటి అధారాలు లేకుంటే సీజ్ చేయాలన్నారు. రూ.10 లక్షల వరకు సరైన ఆధారా లు ఉన్నా సీజ్ చేయరు కానీ, ఇన్‌కమ్ టాక్స్ వారికి సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. పెళ్ళిళ్లు, పండుగల పేరున భోజనాలు ఏర్పాటు చేయడం, కానుకలు ఇవ్వడం వంటివి చేయొద్దన్నారు. ప్రతీ అభ్యర్థి బ్యాంక్ ఖాతా ఏర్పాటు చేసుకొని ఖర్చు వివరాలు సమర్పించాలని సూచించారు. రాజకీయ ప్రకటనలకు సంబంధించి మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ, సోషల్ మీడియా తదితర విధులను సంబంధిత అధికారి చూడాలన్నారు. నూతన ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి అక్టోబరు 31 వరకు అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 80 సంవత్సరాలు దాటిన వృద్ధులు, దివ్యాంగులు, అత్యవసర చికిత్స పొందుతున్న ఓటర్ల జాబితాను సిద్ధం చేసుకోవాలన్నారు. వారి ఇంటికి బీఎల్‌వో రెండు సార్లు వెళ్ళి పరిశీలించాలన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఫారం 12 అందించాలని చెప్పారు. దివ్యాంగుల సదరం ధ్రువపత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించాల న్నారు. 12 రోజుల్లోగా జాబితాను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఇంటి నుంచి ఓటు వేసే వారు, ఆరోగ్య పరిస్థితి బాగా లేని ఓటర్లను వీడియో సమక్షంలో పరిశీలించాలని చెప్పారు. మరణించిన వారి వివరాలను సరి చూసుకోవాలని తహసీల్దార్లను ఆదేశించారు. పోలింగ్ రోజు విదుల్లో ఉండే అధికారులకు వారం రోజుల ముందుగా పోస్టల్ బ్యాలెట్ కవర్లను అందించాలని చెప్పారు.

prajamantalau daily pages (17-10)_times of varha main (13-2).qxd 10/17/2023 1:00 AM Page 4



## ధర్మపురి బిజెపి అభ్యర్థిగా క్యాతం వెంకటరమణ?



**గొల్లపల్లి అక్టోబర్ 16 (ప్రజామంటలు):** బిజెపి తోపాటు ఏబీవీపీ ఆర్ఎస్ఎస్ బిఎమ్ఎస్ లాంటి ఆర్ఎస్ఎస్ అనుబంధ క్షేత్రాలలో గత 35 సంవత్సరాలుగా పని చేస్తున్న ఖ్యాతం వెంకటరమణకు ధర్మపురి నియోజక వర్గ బిజెపి అభ్యర్థిగా అవకాశం ఇవ్వనున్నట్టు తెలుస్తుంది. ధర్మపురిలో 2012వ సంవత్సరం నుండి కార్తీక మాస సమయంలో గోదావరి హారతి కార్యక్రమాన్ని నిర్వహించడంలో ముఖ్య భూమిక పోషిస్తున్నారు గోదావరి హారతి రాష్ట్ర కోకన్వీనర్ గా వ్యవహరిస్తూ ఈ ప్రాంతంలో సుపరిచితమైన వ్యక్తిగా ఉన్నారు. ప్రస్తుతం బిజెపి అసిఫాబాద్ నియోజకవర్గ ప్రబారిగా సిద్దిపేట జిల్లా ఎస్సీ మోర్చా ఇంచార్జిగా కొనసాగుతున్నారు. వివేక్ వెంకటస్వామి గారు ధర్మాపూర్‌లో పోటీ చేయని పక్షంలో వెంకటరమణను బరిలో నిలపడానికి అధిష్టానం ఆలోచిస్తున్నట్టుగా తెలుస్తుంది. బిజెపి జాతీయ నాయకులైన మురళీధర్ రావు కిషన్ రెడ్డి బండి సంజయ్ తోటి సాన్నిహిత్యం ఉన్న నాయకుడే కాకుండా వివేక్ వెంకటస్వామి ఆశీస్సులు కూడా ఉన్నట్టు తెలుస్తుంది.

## భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా వి. విజయలక్ష్మి



**గుంతకల్లు అక్టోబర్ 16 (ప్రజామంటలు):** బిజెపి రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలుగా వనగొంది. విజయలక్ష్మి నియామకమైంది. తాను బిజెపి మహిళా మోర్చ జిల్లా ఉపాధ్యక్షురాలిగా, బేటి బచావో బేటి పడావో జిల్లా కన్వీనర్ గ, బీజేపీ జిల్లా కార్యదర్శి గా, బేటి బచావో బేటి పడావో రాష్ట్ర కో కన్వనర్ గా కాసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవాలయం ధర్మకర్త గా, యోగా టీచర్ గా కేంద్రీయ విద్యాలయ పాఠశాల కమిటి మెంబర్ గా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా బిజెపి మహిళ మోర్చ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ గా బాధ్యతలను నిర్వర్తించి నిరంతరం సమాజ సేవా మరియు ప్రజా సమస్యలపై కృషీ చేసినందుకు భారతీయ జనతా పార్టీ కి తాను చేసిన సేవలను గుర్తించి ఆంధ్ర ప్రదేశ్ బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా బాధ్యతలు అప్పగించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధరేశ్వరి మేడమ్, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జి., మహిళా మోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు నిర్మల కిషోర్, రాయలసీమ జోనల్ ఇన్చార్జ్ బిట్రా శివ నారాయణ, జిల్లా అధ్యక్షులు సంధిరెడ్డి శ్రీనివాసులు, అసెంబ్లీ కన్వీనర్ విశ్వనాథ్ లకు మరియు రాష్ట్ర, జిల్లా,స్థానిక నాయకులు అందరికీ పేరుపేరున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మీరు తనపై ఉంచిన నమ్మకాన్ని సమర్థవంతంగా పనిచేసే బిజెపి మహిళా మోర్చా ప్రథమ స్థానంలో ఉండడానికి నా వంతు కృషి చేస్తానని అలాగే సమాజ సేవ మరియు ప్రజల సమస్యల పైన నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నానన్నారు.

## నేడు ఎల్కతుర్తికి మార్నింగ్ వాక్‌కు పొన్నం ప్రభాకర్ గౌడ్

### మండల కాంగ్రెస్ కమిటీ ఆహ్వానం



**ఎల్కతుర్తి అక్టోబర్ 16 (ప్రజామంటలు):** నేడు ఉదయం అనగా 17.10.2023. మంగళవారం కరీంనగర్ మాజీ ఎంపీ శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎల్కతుర్తి మండల కేంద్రానికి ఉదయం 6 గంటలకు మార్నింగ్ వాక్ కు వస్తున్నారు కావున ఎల్కతుర్తి మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ కమిటీ ఆహ్వానం పలుకుతుంది.

### బిఆర్ఎస్ ప్రభుత్వం వారి అభివృద్ధికి నిదర్శనంగా

# శ్వేత పత్రం విడుదల చేయగలరా?

### ధర్మయుద్ధంలో ధర్మం (బిజెపి) గెలిచి తీరుతుంది



**జగిత్యాల అక్టోబర్ 16 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ జగిత్యాల నియోజకవర్గం విస్తృత స్థాయి నియోజకవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా నిజామాబాద్ ధర్మపురి అరవింద్, మహారాష్ట్ర పూణే కు చెందిన ఎమ్మెల్సీ మాజీ మంత్రి రామ్ షిండే (జిల్లా ఇన్చార్జి) మరియు బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డా. బోగ శ్రావణి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ మాట్లాడుతూ జగిత్యాలలో డబుల్ బెడ్ రూమ్ స్కామ్ పై సీనియర్ కాంగ్రెస్ నేత ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదు.. అయన కూడా మరో మల్లారెడ్డిగా మారుతుండు. తెలంగాణ సొమ్మును కొళ్లగొట్టిన ఎమ్మెల్సీ కవిత బీహార్ జైలుకు వెళ్లడం పక్కా అన్నారు. బిజెపి అధికారం లోకి వస్తే ముత్యంపేట్ షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తాం. జగిత్యాలలో కాంగ్రెస్ మూడో స్థానం.. కాంగ్రెస్కు ఓటు వేసిన టిఆర్ఎస్ కు ఓటు వేసిన సీఎం అయ్యేది కేసీఆర్. రేవంత్ రెడ్డి సంచులు బంద్ అయి, లారీల్లో కోట్ల డబ్బు తరలుతొంది. ఈ కార్యక్రమంలో బి జె పి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి మాట్లాడుతూ....బి ఆర్ ఎస్ గురించి మాట్లాదాల్సి వస్తే మనం మాట్లాడుకోవాల్సింది ముఖ్యంగా వారి అవినీతి గురించి మాత్రమే అంతకు మించి వాళ్ళు సాధించింది శూన్యం అన్ని చెప్పక తప్పదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వారి అభివృద్ధికి నిదర్శనంగా స్వేత పత్రం విడుదల చేయగలరా అని ప్రశ్నించారు. బిజెపి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు ప్రతి గడపగడపకి బిజెపి నినాదం తీసుకెళ్లాలి అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బిజెపి సంక్షేమ అభివృద్ధి పథకాలు కార్యక్రమాలు అన్నిటిని ప్రజలకు పూర్తిస్థాయిలో వివరణ ఇవ్వాల్సిందిగా కార్యకర్తలకు దిశా-నిర్దేశం చేశారు. ఈ ధర్మయుద్ధంలో విజయకేతనం ఎగురవేస్తాం. ధర్మ యుద్ధంలో గెలిచి తీరతామంటూ భరోసా వ్యక్తం చేశారు. మోడీ సైన్యంలో అరవింద్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి అరాచక అక్రమాలకు, చరమగీతం పాడితీరతమన్నారు. ఎన్నికల ఫలితాల తెల్లారి బిఆర్ఎస్ నాయకుల తలరాతలు బట్టబయలు అవుతాయని ఎద్దేవా చేశారు. రాబోయేది రామరాజ్యం అంటూ పలికారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల అసెంబ్లీ కన్వీనర్ చిలకమర్రి మదన్మోహన్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పడాల తిరుపతి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రగిల్ల సత్యనారాయణ, జిల్లా కోశాధికారి సంకట దశరథ రెడ్డి, వివిధ మోర్చాల అధ్యక్షులు మరియు మండల అధ్యక్షులు బూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జులు మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రీ మాతగా దర్శనమిచ్చిన అమ్మవారు

### నేత్ర పర్వంగా దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**భీమదేవరపల్లి అక్టోబర్ 16 (ప్రజామంటలు):** ములకనూరులో దసరా ఉత్సవాలు సందడి చేస్తున్నాయి. గ్రామంలోని వివేకానంద యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా దేవీ నవరాత్రుల సందర్భంగా సోమవారం అమ్మవారు శ్రీ గాయత్రి మాతగా దర్శనమిచ్చారు. అమ్మవారిని భక్తి శ్రద్ధలతో పూజించుకుంటే వారి కష్టాలు గట్టెక్కుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. నిర్వాహకులు, భక్తులు అమ్మవారిని రోజుకో రూపంలో అలంకరించి విశేష పూజలు అందిస్తున్నారు. అనంతరం దుర్గామాత విగ్రహానికి పంచామృత అభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ అధ్యక్షులు బైరి రాంబాబు, భక్తులు, సభ్యులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల సంఘం రౌండ్ టేబుల్ సమావేశం వాయిదా

### ఎన్నికల కోడ్ అడ్డంకి

### విలేఖరుల సమావేశంలో వెల్లడించిన అధ్యక్షులు రాజగోపాల్



**కరీంనగర్ / జగిత్యాల అక్టోబర్ 16 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ అధ్వర్యంలో వివిధప్రజా సంఘాలతో సోమవారం అక్టోబర్ 16న కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో జరగాల్సిన రౌండ్ టేబుల్ సమావేశం ఎన్నికల కోడ్ కారణంగా వాయిదా పడ్డదని సభాధ్యక్షులు సీపతి రాజగోపాల్ తెలిపారు. కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో వారు సోమవారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఆదివారం రాత్రి ఆలస్యంగా రెవెన్యూ, పోలీస్ ఉన్నతాధికారులు ఫోన్ కాల్స్ ద్వారా ఎన్నికల కోడ్ ఉన్నందున ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి సమావేశాలు నిర్వహించ రాదని ఆదేశాలు జారీ చేసినట్లు శ్రీపతి రాజగోపాల్ సూచించారు. సోమవారం ఆన్ లైన్ ద్వారా రౌండ్ టేబుల్ సమావేశం అనుమతికై దరఖాస్తు చేయడం జరిగిందన్నారు. అనుమతి పత్రం రాగానే తిరిగి కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశం యధావిధిగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు శ్రీపతి రాజగోపాల్, ఉపాధ్యక్షులు నార వినోద్, సహాయ కార్యదర్శి బొడ్డుపెల్లి రవి, కోశాధికారి పోగుల రాజేశం, కార్యవర్గ సభ్యులు యాదనవేని పర్వతాలు, కడ రాజన్న, మోట పలుకుల వెంకట్, దళిత లిబరేషన్ ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడి సుదర్శన్, ఆదివాసీ తుడుండెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రాల రవీందర్, భీమ్ ఆర్మీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బోయినపెల్లి చంద్రయ్య, జగిత్యాల జిల్లా అధ్యక్షులు కుశనపెల్లి ప్రేమ్ సాగర్, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్టేట్ కౌన్సిల్ మెంబర్ మల్లయ్య మహర్షి తదితరులు హాజరయ్యారు.

### గౌరవెల్లి ప్రాజెక్టును ఎన్నికల తర్వాత ప్రారంభించి

# హుస్నాబాద్‌ను సస్యశ్యామలం చేస్తా

### ప్రజారంజకమైన మేనిఫెస్టో తయారు చేశాము ఆశీర్వదించండి : కేసీఆర్





**హుస్నాబాద్ 16 అక్టోబర్ (ప్రజామంటలు):** ఆదివారం హుస్నాబాద్ గడ్డమీద ప్రజా ఆశీర్వాద సభ, మొట్టమొదటి కేసీఆర్ ఎన్నికల ప్రచార బహిరంగ సభ జరిగింది. వేలాదిగా తరలివచ్చిన మహిళలు, యువకులు, ప్రజల కోలాటాలు, డప్పు చప్పుళ్ళు, బతుకమ్మలతో, వివిధ కుల వృత్తుల వేషధారణలతో, లంబాడి మహిళల నృత్యాలతో సభకు వచ్చారు. ముఖ్యమంత్రి కేసిఆర్ సహకారంతో హుస్నాబాద్ ను వేలకోట్లతో అభివృద్ధి చేశా.. ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ.... అతిథులందరికీ స్వాగతం సుస్వాగతం తెలియజేస్తూ తనపై అభిమానంతో హుస్నాబాద్ నియోజకవర్గ నలుమూలల నుండి వచ్చిన ప్రజానీకానికి పేరుపేరునా అక్కాచెల్లెళ్లకు, అన్నదమ్ములకు, యువకులకు బీఆర్ఎస్ కుటుంబ సభ్యులకు అందరికీ కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు కేసిఆర్ ఆశీర్వాదంతో మంత్రి హరీష్ రావు, కేటీఆర్‌ల సహకారంతో తొమ్మిదిన్నర సంవత్సరాల నుండి హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి సంక్షేమం లో తొమ్మిది వేల కోట్లతో అభివృద్ధి చేశానని మరొకసారి హుస్నాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి అని కోరారు ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు నమ్మవద్దని హితవు పలికారు.

### మూడవసారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, కేసిఆర్‌ను ఆశీర్వదించాలి : బోయినపెల్లి వినోద్ కుమార్

రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయినపెల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ.... హైదరాబాదులో మేనిఫెస్టో విడుదల చేసి కేసిఆర్ హుస్నాబాద్ ప్రజల ఆశీర్వాదం కోసం వచ్చారని గత రెండు పర్యాయాలు ఆశీర్వదించారు మూడవసారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, కేసిఆర్ ని హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ని ఆశీర్వదించాలని కోరారు.

### హుస్నాబాద్ ప్రజలంటే కేసిఆర్ కు ప్రేమ, నమ్మకం మంత్రి హరీష్ రావు

మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.... గత ఎన్నికలలో 88 సీట్లు వచ్చాయి ఈసారి తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో 100 పైచీలకు సీట్లు వస్తాయని నమ్మకాన్ని వెలిబుచ్చారు. హుస్నాబాద్ ప్రజలంటే కేసిఆర్ కు ప్రేమ నమ్మకం గురి ఈ మట్టికి మహిమ ఉందని, హుస్నాబాద్ ఎల్లమ్మ తల్లి దయ తెలంగాణ ప్రజలందరికీ ఉందని మరొకసారి బీఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టం కట్టాలని కేసిఆర్ మేనిఫెస్టో చూసి ప్రజల హృదయాలు ఉప్పొంగిపోయాయని, ప్రతిపక్షాల గుండెలు మాత్రం మండుతున్నాయని మాట ఇస్తే తప్పడు కేసీఆర్ కచ్చితంగా అమలు చేస్తారు ఒకప్పుడు హుస్నాబాద్ కరువు పీడిత, కల్లోలిత ప్రాంతమని గోడల మీద రాతలు ఉండేవి నినాదాలుగా కానీ ఆ నినాదాలను సతీష్ కుమార్ నిజం చేశారని నిజమైన నాయకుడు సౌమ్యుడు అందరికీ అందుబాటులో ఉండే సతీష్ కుమార్ ను మరొకసారి గెలిపించాలని, కెప్టెన్ కుటుంబం తెలంగాణకు ఎంతో సేవ చేసిన కుటుంబమని వారి కుటుంబం ప్రజలందరి మేలుకోలే కుటుంబమని ఆ కుటుంబానికి కేసీఆర్ కు దగ్గరి అనుబంధం ఉందని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.... సభాధ్యక్షులు ఎమ్మెల్యే సతీష్ కుమార్, కేశవరావు, కెప్టెన్ లక్ష్మీకాంతరావు, హరీష్ రావు, వినోద్ కుమార్, జడ్పీ చైర్మన్లు డాక్టర్ సుధీర్ కుమార్, రోజా శర్మ, సీనియర్ నాయకులు కర్ర శ్రీహరి, రవీందర్రావు, సుధాకర్ రెడ్డి ,భూపతిరెడ్డి, హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత అలాగే ఎంపీపీలు, ఎంపీటీసీలు, పార్టీ మండల అధ్యక్షులు, గ్రామాల బీఆర్ఎస్ కార్యకర్తలు అందరికీ పేరుపేరునా నమస్కారాలు తెలియజేస్తూ 2018 శాసనసభ ఎన్నికల ప్రచారాన్ని హుస్నాబాద్ నుండి ప్రారంభించి 88 సీట్లతో అఖండమైన విజయాన్ని సాధించామని హుస్నాబాద్ నుంచి జైత్రయాత్ర అలాగే కొనసాగాలని మూడోసారి 100 పైచిలుకు సీట్లు సాధించాలని ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఎలక్షన్ రాగానే ఎంతోమంది వస్తారు వాళ్ళ మాటలన్నీ పట్టించుకోవద్దు రాయేందో, రత్నమేందో గుర్తుపట్టాలని మన ఓటు మన తలరాతను, మన తాలూకా రాతను, జిల్లా రాతను మారుస్తుందని ప్రజల ఓటు గెలవాలి వారి ఆకాంక్షలు నెరవేరాలని అన్నారు. 9 సంవత్సరాల క్రిందట ఎట్లుండే తెలంగాణ ఇప్పుడు ఎట్లా అయింది ప్రజలందరూ గమనించాలన్నారు. పెన్షన్లు విధి వంచితులకు భరోసాగా ఇస్తున్నామని వారిని సమాజం కాపాడుకోవాలని అందుకోసమే పెన్షన్లు 5000 చేస్తున్నానని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టును ఆరు నెలలలోపు నేనే వచ్చి ప్రారంభిస్తానని కేసిఆర్ అన్నారు. మహాసముద్రం గండిని పూడ్చడం ద్వారా హుస్నాబాద్ ప్రాంతంలో భూగర్భ జలాలు పెరిగాయని ఇక్కడి మిత్రుడు కవ్వ లక్ష్మారెడ్డి స్వయంగా నన్ను తీసుకువెళ్లి చూయించి కెప్టెన్ సహకారంతో పూర్తి చేశామని అన్నారు. హుస్నాబాద్ కు కావలసినవి శనగరం ప్రాజెక్టు మరమ్మత్తులు, కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానాన్ని అభివృద్ధి చేయడం చిన్నతనంలో నేను వీరభద్ర స్వామి జాతరకు వచ్చానని మిఠాయి కూడా తిన్నానని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. ఎల్కతుర్తి నుండి సిద్దిపేట రహదారి, ముల్కనూరులో బస్టాండు ఎల్కతుర్తి కి జూనియర్ కాలేజీ మంజూరు చేస్తానని పటిష్టమైన ఆర్థిక వ్యవస్థతో సంక్షేమ ఎజెండాతో ముందుకు పోతున్నామని తెలంగాణలో బీఆర్ఎస్ గెలవడం చారిత్రాత్మక అవసరమని అన్నారు. హుస్నాబాద్ ప్రజా ఆశీర్వాద సభ వేదిక పైన కేసిఆర్ హుస్నాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సతీష్ కుమార్ కు బి ఫామ్ అందించారు సతీష్ కుమార్ మంచి మనిషి అని ప్రజలకు సేవ చేస్తాడని అందరికీ అందుబాటులో ఉంటాడని ఆయనను తిరిగి భారీ మెజారిటీతో హుస్నాబాద్ ప్రజలు గెలిపించాలని కేసీఆర్ కోరారు. మీ ఆశీర్వాదం కోసం వచ్చా.. రైతుల, పేదల, సంక్షేమ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రకటించాను 2023 శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 95 స్థానాలు నుండి 105 స్థానాల వరకు గెలుస్తాదనే ధీమాను కేసిఆర్ వ్యక్తం చేశారు.

## తనిఖీల్లో పట్టుబడ్డ గంజాయితో డీసీఎం వ్యాన్



**ఎల్కతుర్తి అక్టోబర్ 16 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలము పెంచికల్ పేట్ చెక్ పోస్ట్ వద్ద డీసీఎం వ్యాన్ లో తరలిస్తున్న గంజాయి దీని సుమారు 75 లక్షల విలువగల గంజాయి ఆంధ్ర ప్రదేశ్ నుండి మహారాష్ట్రకు తరలిస్తుండగా ఎల్కతుర్తి మండల పెంచికల్ పేట్ గ్రామ చెక్ పోస్ట్ వద్ద తనిఖీ చేయగా గంజాయి ఉన్నట్టు నిర్ధారణ అయింది డీసీఎం వ్యాన్ లో ఐదుగురు వ్యక్తులు ఉండగా తనిఖీ చేస్తున్న సమయంలో ముగ్గురు నిందితులు ఫరార్ అయినట్టుగా ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## విశ్వ తెలంగాణ దిన పత్రిక ప్రారంభోత్సవం చేసిన లోక బాపు రెడ్డి



**కథలా పూర్ అక్టోబర్ 15 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల భూషణ్ రావు పేట్ గ్రామంలో విశ్వ తెలంగాణ తెలుగు దిన పత్రిక ప్రారంభోత్సవం చేసిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి. ఈ కార్యక్రమంలో భూషణ్ రావు పేట్ గ్రామ సర్పంచ్ కూన సులోచన శ్రీనివాస్ కథలాపూర్ మండల పాత్రికేయ మిత్రులు, జడ్పిటిసి నాగం భూమయ్య, ఎంపీపీ జవ్వాజి రేవతి గణేష్, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ వర్ధినేని నాగేశ్వర్ రావు,వైస్ ఎంపీపీ గంద్ర కిరణ్ రావు, ఎంపిటిసి కొండ ఆంజనేయులు, మాజీ తాండ్రియాల గ్రామ సర్పంచ్ దయ్యల చిన్న నాగ మల్లేష్, తెడ్డు ప్రశాంత్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు వివిధ గ్రామ మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

prajamantalau daily pages (17-10)_times of varha main (13-2).qxd 10/17/2023 1:00 AM Page 5




# అంగరంగ వైభవంగా అమ్మవారి ఊరేగింపు

**కొలువుదీరిన శ్రీగాయత్రి దుర్గాదేవి**

**మంగళహారతులతో స్వాగతం పలికిన మహిళలు**

**ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు, నృత్య ప్రదర్శనలు**



**జగిత్యాల అక్టోబర్ 16 (ప్రజామంటలు):** పట్టణంలోని ఆధ్వర్యంలో అంగడి బజార్ లో గల శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో శ్రీగాయత్రి దుర్గాదేవి శ్రీ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సోమవారం అంగరంగ వైభవంగా జిల్లా కేంద్రంలో అమ్మవారి విగ్రహాన్ని అంగడి బజార్ నుండి డప్పుచప్పులు, చిన్నారుల వేషధారణలతో అమ్మవారి ఊరేగింపు ప్రారంభమై స్థానిక తహసీల్ చౌరస్తా నుండి, రాం బజార్, యావర్ రోడ్డు, మీదుగా మార్కండేయ దేవాలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. చిన్నారులతో వివిధ వేషధారణ, మహిళలు మంగళహారతులతో, విద్యార్థులు కోలాటాలు ఆడుతూ నృత్యాలు సందడి చేశారు. బతుకమ్మ ఆటపాటలతో చిన్నారులు, మహిళలు పెద్ద సంఖ్యలో భక్తిశ్రద్ధలతో భవాని దీక్షపరుల మధ్యన అంగరంగ వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం దేవాలయంలో పూజ కార్యక్రమాలలో భాగంగా మహా గణపతి పూజ, పుణ్యావాచనం, నవగ్రహ, యోగిని, వాస్తు క్షేత్ర పాలక, బ్రహ్మాది మండల దేవతా స్థాపన, అష్టాదశ శక్తి పీఠ కలశ స్థాపన, అఖండ దీపస్థాపన, రక్షాబంధనం, పంచగవ్య ప్రశనం, మాలాధారణం, మహా పూజ, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ, సాయంత్రం నిత్య పూజ, అంకురారోపణ, మంగళ హారతి, తీర్థ ప్రసాద వితరణ. అల్పాహారం నిర్వహించారు. నవరాత్రోత్సవాలను వేద బ్రాహ్మణుల మంత్రోత్సరణల మధ్య ప్రత్యేక పూజ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో భక్తులు, అర్చకులు, నిర్వాహకులు పద్మశాలి సేవా సంఘం నిర్వహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఊరేగింపులో అమ్మవారి రూపంలో పాల్గొన్న శాతవాహన యూ.పి.ఎస్. విద్యార్థిని 'అలిశెట్టి ఆన్యూ'



శ్రీ సుబ్రహ్మణ్య స్వామి రూపంలో 'అలిశెట్టి కాత్య'

## కేసిఆర్ హామీలు నీటి మూటలే

**కొత్త రేషన్ కార్డ్ లు, పింఛన్లు జారీ లేదు**

**కర్నకంటి మంజుల రెడ్డి**



**హుస్నాబాద్ 16 అక్టోబర్ (ప్రజామంటలు):** సోమవారం హుస్నాబాద్ పట్టణంలోని బీజేపీ హుస్నాబాద్ నియోజకవర్గ నాయకురాలు కర్ణకంటి మంజుల రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ హామీలు నీటి మూటలే తప్పా ప్రజలకు ఒరిగేదేమీ ఏమిలేదని విమర్శించారు. 2014 ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చినా 10 ఏండ్లు గడిచిన నేటికీ ఏ ఒక్క హామీ అమలు కాలేదని, యేళ్లు గడుస్తున్న కొత్త రేషన్ కార్డ్ లు, పింఛన్లు జారీ లేదు దళితుడిని ముఖ్య మంత్రి చేస్తానని, ఉన్న దళిత మంత్రులను అవమనపరుస్తూ మంత్రి వర్గం నుంచి తొలగించిన ఘనత కేసిఆర్ ది, సాధ్యం కానీ హామీలే నిన్న జరిగిన బహిరంగ సభలో ప్రకటించారు తప్పా, ప్రజా శ్రేయస్సు, అభివృద్ధి కోసం ఉపయోగపడే హామీలు వారి మానిఫెస్టోలో లేవని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి చెందిందని సతీష్ కుమార్ అనడం ఆయన అవివేకానికి నిదర్శనమని, ఒక్కసారి అంబేద్కర్ చౌరస్తాలో నిలుచుంటే హుస్నాబాద్ అభివృద్ధి ఏందో తెలుస్తోందన్నారు. ఊరికో బెల్టు షాపు పెట్టి ప్రజలను మందుకు బానిస చేసి, వారి కుటుంబాలలో మన్ను కొట్టి, మహిళల ఉసురు తీస్తుంది బీఆర్ఎస్ పార్టీ అని విమర్శించారు. భారతదేశంలో గౌ. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం అభివృద్ధి చెందుతుందని, ఆయన నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ వల్లే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి అవుతుందని, బీజేపీ పార్టీని అదరించలని, రాబోయే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. నరేంద్ర మోదీ గారు మహిళా అభివృద్ధి కు పాటుపడుతూ, వారి ప్రభుత్వంలో మహిళలకు సముచిత స్థానం కల్పించిన ఘనత నరేంద్ర మోదీ గారిదని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ చెప్పే కల్లబొల్లి కబుర్లు నమ్మి మరోసారి ప్రజలు మోసపోవద్దని నియోజకవర్గ ప్రజలకు తెలియజేసారు. రాబోయేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమని, తెలంగాణ అభివృద్ధి భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ సిద్ధిపేట జిల్లా కోశాధికారి, కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్ మ్యాదరబోయిన వేణు యాదవ్, హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, అక్కన్నపేట మండల అధ్యక్షుడు గోళ్లపల్లి వీరాచారి, చిగురుమామిడి మండల అధ్యక్షుడు దుద్దెడ లక్ష్మీ నారాయణ, వొద్దుల అశోక్, నాయకులు పాల్గొన్నారు.

## రోడ్లపై దాన్యం ఆరబోస్తే కేసులు నమోదు చేస్తాం

**వంగర ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు**

**రోడ్లపై ధాన్యం కుప్పలతో ప్రమాదాల బారిన వాహనదారులు**



**భీమదేవరపల్లి అక్టోబర్ 16 (ప్రజామంటలు):** రైతులు తాము పండించిన వరి, ధాన్యం కుప్పలు ఆరబెట్టుకునేందుకు రోడ్లను ఉపయోగించు కోవద్దని వంగర ఎస్సై ఈరోజు వెంకటేశ్వర్లు రైతులకు సూచిం చారు. రోడ్లపై వరి, ధాన్యం కుప్పలు ప్రయాణికులకు ఇబ్బందిగా మారుతున్నాయని, ఆయన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఇకపై రోడ్లపై దాన్యం పోస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

**రైతుల కల్లాలకు స్థలం కరువు:**

మండలంలో భూముల ధరలు ఎక్కువగా ఉండటంతో పంట ఆరబెట్టి ఎందుకు స్థలం దొరకడం లేదు. దీంతో ధాన్యం ఆరబెట్టడానికి కల్లాలు కరువై రైతులు రోడ్డులో ఎంచుకుంటున్నారు.

## ఢిల్లీలో సేవారత్న నేషనల్ అవార్డు అందుకున్న

## మాడుగుల రాజ్ కుమార్




**భీమదేవరపల్లి అక్టోబర్ 16 (ప్రజామంటలు):** మండలానికి చెందిన సీనియర్ రిపోర్టర్ (వెలుగు) మాడుగుల రాజ్ కుమార్ ఆదివారం న్యూఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా బహుజన రైటర్స్ 4 వ, నేషనల్ కాన్ఫరెన్స్లో బహుజన సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారు. ఈ అవార్డ్ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి డా. సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా "డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవారత్న నేషనల్ అవార్డ్" అందుకున్నారు. ఈ సందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ, బహుజన సాహిత్య అకాడమి ప్రతి ఏటా ప్రజా ఉద్యమకారులకు, కవులకు, రచయితలకు, సంఘ సేవకులకు, స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేస్తున్నట్లు తెలిపారు. దేశం లోని 27 రాష్ట్రాల నుండి సుమారుగా 1000 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్కి హాజరైనారని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సోషల్ వెల్ఫేర్, లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్ మినిస్టర్ రాజ్ కుమార్ ఆనంద్, ఢిల్లీ ఎమ్మెల్యే విశేష్ రవి పాల్గొన్నారు. వారితో పాటు ఢిల్లీ రాష్ట్ర అధ్యక్షులు మన్వీర్ సింగ్, పచ్చ నేషనల్ కో.ఆర్డినేటర్ డా. విజయ లలిత, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గౌతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మాడుగుల రాజ్ కుమార్ మాట్లాడుతూ ఈ అవార్డు ఇచ్చిన బహుజన సాహిత్య అకాడమీకి ధన్యవాదాలు తెలిపారు.

## జనగామలో సిఎం కెసిఆర్ సభ

**విపక్ష నేతల ముందస్తు అరెస్టులు**



**జనగామ అక్టోబర్ 16 (ప్రజామంటలు):** ముఖ్యమంత్రి కెసిఆర్ జనగామలో నిర్వహిస్తున్న బిఆర్ఎస్ ఎన్నికల బహిరంగ సభకు విచ్చేస్తున్న సందర్భంగా ముందస్తుగా జనగామ జిల్లా పోలీస్ యంత్రాంగం విపక్షాల నేతలను అరెస్టు చేశారు. ప్రతిపక్ష పార్టీల నాయకులను కార్యకర్తలను ఆదివారం రాత్రి నుండి వివిధ మండల పోలీస్ స్టేషన్ లో అరెస్టు చేసి నిర్బంధించారు. జనగామ జిల్లా కేంద్రంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి సొప్పరి సోమయ్య, కమిటీ సభ్యులు బూడిది గోపి పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దడిగ సందీప్ లను అక్రమంగా గృహనిర్బంధం చేశారు. అలాగే బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆరుట్ల దశమంత రెడ్డి ని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చర్య పూర్తి అప్రజాస్వామ్య చర్య అన్నారు. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత విపక్షాలను అరెస్టు చేయడం దారుణమని, ఈ విషయమై ఎలక్షన్ కమీషన్ కు ఫిర్యాదు చేస్తామని అన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులు శివరాజ్, జెఎసి కన్వీనర్ మంగళంపల్లి రాజు, తుంగ కౌశిక్ తదితరులను ముందస్తు అరెస్టు చేశారు.

## చంద్రప్రభ వాహనంపై ఊరేగిన స్వామివారు





**కోరుట్ల అక్టోబర్ 15 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణ ఆదర్శనగర్లో గల శ్రీ అష్టలక్ష్మి సమేత శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో దసరా శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామి వారు చంద్రప్రభ వాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వడానికి పట్టణ పురవీధుల ఉండగా వేంచేగా మహిళలు మంగళహారతులతో స్వామివారికి స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు బూరుగు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ.... ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా దసరా శరన్నవరాత్రోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ఉదయం ఆలయంలో అభిషేకం హోమం కార్యక్రమాలు సముద్రాల శ్రీరామాచార్యుల వైదిక నిర్వహణలో నిర్వహించి అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు ఇందుర్తి మధుసూదనాచారి, అభినయ్, కుమారాచార్యులు, శ్రీకాంత్ ఆచార్యులు, పెరంబుదూరి శ్రీనివాస్, ఎలిశెట్టి భూమారెడ్డి, చౌటుకూరి అంజయ్య గౌడ్, ముత్యాల గంగాధర్, వెంకటేశ్వరరావు, మహేష్, వెంకట్రాములు, సురేష్, చిలుక గంగాధర్, రమేష్, కిరణ్, భూమయ్య, సతీష్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



**గొల్లపల్లి అక్టోబర్ 16(ప్రజా మంటలు)**

గొల్లపల్లి మండల లో వెంగళపురం గ్రామానికి చెందిన అంతేల్పుల రాకేష్ (తండ్రి లచ్చయ్య) 22 సం. కొన్ని రోజులుగా అమ్మాయితో ప్రేమ వ్యవహారం నడిపిస్తున్నాడని అమ్మాయి కొన్ని రోజులుగా తనతో మాట్లాడటం లేదని పెళ్లికి ఒప్పుకోవడం లేదని అతడు మనస్థాపానికి గురై, బతికి ఉండి ఏం లాభం అని బాధపడేవాడు. సోమమవారం ఉదయం ఇంటిలోని దూలానికి ఉరివేసుకొని మరణించి ఉన్నట్లు తల్లి అంతేల్పుల లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఎస్సై నరేష్ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బీజేపీ కోరుట్ల నియోజకవర్గ బూత్ స్థాయి సమావేశం

**రాష్ట్రంలో మార్పు ఇందూరు పార్లమెంట్ తోనే**

**ఎంపీ ధర్మపురి అరవింద్**





**కోరుట్ల అక్టోబర్ 16(ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పతనం ఇందూరు పార్లమెంట్ తోనే మొదలైందని, గత పార్లమెంట్ ఎన్నికల్లో ఇందూరు పార్లమెంట్ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకోవడమే దానికి నిదర్శనమని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ అన్నారు. భారతీయ జనతా పార్టీ కోరుట్ల నియోజకవర్గ బూత్ స్థాయి సన్నాహక సమావేశాన్ని కోరుట్ల పట్టణంలోని కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్ లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ మాట్లాడుతూ పసుపు బోర్డు కావాలనే గత 4దశాబ్దాల కలను దేశ ప్రధాని నరేంద్రమోడీ నెరవేర్చారన్నారు. పసుపు బోర్డుతో అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు లభిస్తుందని, రైతు పండించిన పసుపుకు దళారి వ్యవస్థ లేకుండా గిట్టుబాటు ధర వస్తుందన్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం అన్న చందంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని, రైతులు విత్తనాలు నాటినపుడే కొనుగోళ్ళకు ప్రభుత్వం సిద్ధంగా ఉండాలన్నారు. రైతుల సంక్షేమానికి జిల్లాకు ఒక బోర్డును కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఈ క్రమంలోనే ఇందూరు జిల్లాకు పసుపు బోర్డు, జగిత్యాల జిల్లాకు మామిడి కొనుగోళ్ల కేంద్రాన్ని కేంద్రం ఏర్పాటు చేసిందన్నారు. పసుపు, మామిడి పంటలకు ఎలాంటి అభివృద్ధి చేపట్టలేని గత ప్రభుత్వాలు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేపడితే విమర్శించడం పట్ల ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో మూతపడ్డ షుగర్ ఫ్యాక్టరీలను పునఃప్రారంభించిన ఘనత.బీజేపీదే అన్నారు. ప్రజల సంక్షేమానికి పనిచేసే నాయకులకే ఓటు వేయాలని, అప్పుడే మరింత అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రధాని మోడీని దూషించడం బీఆర్ఎస్ నాయకులు మానుకోవాలని, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులను ఫుట్ బాల్ ఆడుకొని రాష్ట్రంలో బీజేపీ జెండాను ఎగురవేస్తామన్నారు. తెలంగాణ సెంటిమెంట్ మీద రాష్ట్రం నడుస్తుందని కేసీఆర్ తెలుసునని, ప్రస్తుతం ఆ సెంటిమెంట్ ను నమ్మే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరని మార్పును కోరుకుంటున్నారన్నారు. మేనిఫెస్టో పేరుతో ప్రజలను కేసీఆర్ మోసం చేస్తున్నాడని, 2014, 2018ఎన్నికల సమయంలో ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ఎక్కడపోయిందన్నారు. బీఆర్ఎస్ లో సీఎం క్యాండిడేట్ కోసం సీక్రెట్ ఓటింగ్ నిర్వస్తే హరీష్ రావుకే మెజార్టీ వస్తుందని, కేటీఆర్ అడ్రస్ లేకుండా పోతాదన్నారు. ఈ ఎన్నికల్లో తాను కోరుట్ల నుండి పోటీ చేస్తానన్న టెన్షన్ బీఆర్ఎస్ నాయకుల్లో నెలకొందని, ఎవరు పోటీ చేసిన బీజేపీ అభ్యర్థి గెలుపు ఖాయమని, తెలంగాణలో బీజేపీ జెండాను ఎగురవేస్తామన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్ర అభివృద్ధి మరింత సులువు అవుతుందన్నారు. అధికారం కోసం ఇతర పార్టీల ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ దగ్గరికి తీసుకుంటుందని, బీజేపీ మాగ్నెట్ అని అందరు తమ దగ్గరకే వస్తారని, మేము ఏ పార్టీ నాయకులను గుంజుకోమన్నారు. ప్రధాని చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పోలింగ్ బూత్ కు వెళ్ళగానే ఈవీఎం మీద కమలం గుర్తు కనబడేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ముందుగా మహారాష్ట్ర ఎమ్మెల్సీ, మాజీ మంత్రి రాంషిండే మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం బూత్ అధ్యక్షులతో పాటూ నాయకులంతా కృషి చేయాలన్నారు. ప్రతి 5సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఎన్నికల్లో సమర్థవంతమైన నాయకున్ని ఎన్నుకోవలన్నారు. పరీక్షల్లో పాస్ కావాలంటే బాగా చదవాలని, ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలవాలంటే మనమంతా కష్టపడాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు మొరపెల్లి సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ రావు, సాంబార్ ప్రభాకర్, కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ సుఖేందర్, పట్టణ అధ్యక్షుడు దాసరి రాజశేఖర్, కార్యదర్శి పోతుగంటి శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ జె.ఎన్. సునీత, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ల టెండర్ ప్రక్రియ పూర్తి



**హుస్నాబాద్ 16 అక్టోబర్ (ప్రజామంటలు):** హుస్నాబాద్ పట్టణంలో మల్లెచెట్టు దగ్గర నూతనంగా నిర్మించిన మున్సిపాలిటీ షాపింగ్ కాంప్లెక్స్ యొక్క షాపులను బాక్స్ టెండర్ ద్వారా కిరాయి పద్ధతిపై ఇచ్చుటకు ఈనెల తొమ్మిది నుండి 13వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించి, వాటిని బాక్సు టెండర్ ద్వారా సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు ఓపెన్ చేయగా అందరికంటే ఎక్కువ అద్దె రుసుము రాసిన వారి ప్రకారము రూములు కేటాయించబడినవి. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ రాజకుమార్,ఆర్ ఐ కృష్ణ, ఎల్ డి సి శంకర్, మున్సిపల్ సిబ్బంది, టెండర్ వేసిన వినియోగదారులు ప్రమీల, నరేష్, శశిధర స్వామి, సురేష్ సాయిలు, వంశీకృష్ణ, పున్న సమ్మయ్య, బత్తుల చంద్రమౌళి, హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

prajamantalau daily pages (17-10)_times of varha main (13-2).qxd 10/17/2023 1:00 AM Page 6



## భోలక్ పూర్‌లో చిన్నారుల బతుకమ్మ వేడుకలు



**సికింద్రాబాద్ అక్టోబర్ 16 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట డివిజన్ భోలక్ పూర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో చిన్నారి విద్యార్థులు బతుకమ్మ వేడుకలను సంప్రదాయబద్దంగా నిర్వహించారు. రంగు, రంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను స్కూల్ ఆవరణలో పెట్టి చుట్టూ చేరి, బతుకమ్మ పాటలకు లయబద్దంగా ఆడుతూ, పాటలు పాడి, అందరిని అలరించారు. సంప్రదాయ దుస్తులు ధరించి, కోలాటం ఆడారు. స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ శ్రీనివాసులు మంచాల మాట్లాడుతూ..మన సంస్కృతి,సంప్రదాయాలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించడానికి తాము ప్రతి పండుగను విశేషంగా నిర్వహిస్తున్నామన్నారు. పండుగల విశిష్టతను ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో చిన్నారి విద్యార్థినులు, వారి పేరెంట్స్, టీచర్లు పాల్గొన్నారు.

## గాంధీలో వరల్డ్ అనిస్తీషియా డే అనిస్తీషియాపై అవెర్నెస్ ర్యాలీ




**సికింద్రాబాద్ అక్టోబర్ 16 (ప్రజామంటలు):** ప్రపంచ అనిస్తీషియా డే సందర్భంగా సోమవారం గాంధీ ఆసుపత్రిలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా మెడికల్ ట్రీట్మెంట్ లో అనిస్తీషియా ప్రాముఖ్యత, దాని పాత్ర గురించి అనిస్తీషియా డిపార్ట్ మెంట్ వైద్యులు వివరించారు. ఈసందర్భంగా ప్లకార్డులు ధరించి డాక్టర్లు, పీజీ వైద్యులు ఆసుపత్రి ఆవరణలో ర్యాలీ నిర్వహించారు. గాంధీ సూపరింటెండెంట్ ఎం.రాజారావు మాట్లాడుతూ.. పేషంట్ ట్రీట్మెంట్, ఆపరేషన్లు, డెలివరీలు, అత్యవసర పరిస్థితుల్లో అనిస్తీషియా డాక్టర్ల పాత్ర ఎంతో ముఖ్యమైనదన్నారు. ఐసీయూ, ఎమర్జెన్సీ, సీపీఆర్, ట్రామా కేసుల్లో అనిస్తీషియా అవసరం అన్నారు. కార్యక్రమంలో అనిస్తీషియా డిపార్ట్ మెంట్ హెచ్.ఓ.డీ డా. హెచ్.ఎల్. రాణి, ఇండియన్ సొసైటీ ఆఫ్ అనిస్తీషియా ప్రెసిడెంట్ ప్రొఫెసర్ నాగార్జున, డా.మురళీధర్, ప్రొ.శ్రీదేవి, అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్లు, వైద్యులు, నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముల్కనూరు సహకార సంఘం డైరెక్టర్ల నామినేషన్ల జాబితా



**భీమదేవరపల్లి అక్టోబర్ 16 (ప్రజామంటలు):** ముల్కనూరు సహకార గ్రామీణ అభివృద్ధి సంఘం కార్యవర్గ సభ్యుల పదవికై సోమవారం ఎన్నికల అధికారి నీరజకు నామినేషన్ల సమర్పించారు. నాలుగవ నియోజకవర్గం నుండి బొల్లపల్లి వీరన్న, జిమ్మల భీమ్ రెడ్డి, ఆరవ నియోజకవర్గం నుండి కర్రె మహేందర్, అన్నం తిరుపతిరావు, నియోజకవర్గం నుండి మండల శ్రీనివాస్, చీకట్ల రాజయ్య, 11వ నియోజకవర్గం నుండి గుగులోతు భాషా, భానోత్ కిషన్, 13వ నియోజకవర్గం నుండి చెవ్వాల బుచ్చయ్య, గద్ద ఐలయ్య, మీస మహేష్ నామినేషన్ పత్రాలు సమర్పించాలని ఎన్నికల అధికారి తెలిపారు. మంగళవారం సాయంత్రం నామినేషన్ పత్రాలు పరిశీలించి అభ్యర్థుల జాబితా ప్రకటిస్తామని అన్నారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ట్రైలర్ మాత్రమే..

### అసలు సినిమా తెరపైకి తెస్తే కేసీఆర్ ప్రచారంలో ఉండడం అనుమానమే

### విలేకరుల సమావేశంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి



**జగిత్యాల అక్టోబర్ 16 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరా భవన్లో సోమవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో కోసం ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తే.. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను సీఎం కేసీఆర్ ఆమోదించారని, ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆర్థిక వనరులను దృష్టిలో ఉంచుకుని 2014లో పెన్షన్ రూ.1000 ఇస్తామని అన్ని పార్టీలు హామీ ఇచ్చాయి. 2018లో పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా పెన్షన్ పెంచాలని రాయికల్లో జరిగిన ఓ సమావేశంలో పెన్షన్ రూ. 2000 ఇస్తామని తాను ప్రతిపాదించానని, అప్పటి మంత్రి కేటీఆర్ రూ.2000 పెన్షన్ ఎక్కడి నుండి ఇస్తారంటూ ఎద్దేవా చేసి, చివరికి కాంగ్రెస్ చూపిన బాటలో నడిచి పెన్షన్ రూ.2016 ఇస్తామన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ నిరుద్యోగ భృతి రూ.3000 ఇస్తామంటే బీఆర్ఎస్ రూ.3016 ఇస్తామన్నారు. ఉద్యోగ విరమణ వయసు 60ఏళ్లకు పెంచుతామంటే వాళ్లు 61 ఏళ్లు అన్నారు. పెన్షన్ వయసు 58 ఏళ్లు అంటే వాళ్లు 57ఏళ్లు అన్నారు. కాంగ్రెస్ ప్రస్తుతం రూ.500లకు సిలిండర్ అంటే రూ.400 అంటున్నారు. అధికారంలో ఉండి కూడా ఇన్నాళ్ల నుండి సిలిండర్ 400 లకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ పాలనలో కేంద్రం సిలిండర్ ధర పెంచితే మహిళలపై భారం పడకూడదని వైఎస్సార్ రాయితీ కల్పించి, సిలిండర్ భారం సామాన్యులపై పడకుండా ఆదుకున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు కేసీఆర్ రాజముద్ర వేశారు. 2004-2014 మధ్య అర్హత ప్రాతిపదికన కుల,మతాలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా ఇల్లు కేటాయించామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్లలో ఇల్లు కట్టుకునేందుకు ఒక్కరికైనా ఒక గుంట జాగా ఇచ్చారా అని కెసిఆర్ ను నిలదీశారు. జగిత్యాలలో కాంగ్రెస్ పాలనలో సేకరించిన భూమిలోనే నేడు డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించారని అన్నారు. వ్యవసాయ పెట్టుబడిని, పెరుగుతున్న ధరలను పరిగణలోకి తీసుకొని రైతు బంధు రూ.15000 ఇస్తామంటే కాంగ్రెస్ చెప్పింది నిజమే..మేము కూడా మెల్లగా ఇస్తామంటున్నారని అన్నారు. 2013-14లో తెలంగాణ ప్రాంత బడ్జెట్ 60వేల కోట్లు, ప్రస్తుతం 4లక్షల కోట్ల బడ్జెట్.. వరి ధాన్యానికి అదనంగా మద్దతు ధర రూ.500 చత్తీస్ఘడ్లో అమలు చేస్తున్నాం. సిలిండర్ రూ.500లకే రాజస్తాన్లో ఇస్తున్నాం. ఇల్లు లేని నిరుపేద వర్గాలకు ఇల్లు నిర్మించడం కాంగ్రెస్ ఆలోచన విధానం. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ గృహాలు నిర్మించినం. అర్హత ప్రాతిపదికన ఇల్లు లేనివారందరికి ఇల్లు కేటాయించినం. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు వయసుతో నిమిత్తం లేకుండ ప్రతి నెలా రూ.2500 ఇస్తామని కాంగ్రెస్ చెబితే మేము కూడా రూ.3000 ఇస్తామని కాంగ్రెస్ గ్యారంటీలకు కేసీఆర్ ఆమోద ముద్ర వేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో సమిధలైన నిరుద్యోగ, యువత, ఉద్యోగస్తుల గురించి బీఆర్ఎస్ మేనిఫెస్టోలో ఒక్క మాటా అయినా చెప్పారా.. జాబ్ క్యాలెండర్ ప్రకటించారా.. నిరుద్యోగ భృతిపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. నిరుద్యోగ యువత ఆత్మస్థైర్యం దెబ్బతీసేలా మంత్రి కేటీఆర్ మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగస్తులు ఓపీఎస్ కావాలని ఉద్యమిస్తుంటే పదేళ్ల నుండి నిద్రపోయి ఇప్పుడు కమిటీ వేస్తారట అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో 20న రాహుల్ గాంధీ పర్యటన ఉంటుందని ఏఐసీసీ కార్యదర్శి తెలిపారు. తెలంగాణలో నూరుశాతం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కర్ణాటకలో ఐదు గ్యారంటీలు ఇచ్చి, ఇప్పటికే నాలుగు గ్యారంటీలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఏర్పడబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## బిజెపి, బిఆర్ఎస్ లను ఓడించండి

### రెడ్ ఫ్లాగ్ విజ్ఞప్తి




**జనగామ అక్టోబర్ 16 (ప్రజామంటలు):** రానున్న ఎన్నికల్లో బిజెపి, బీఆర్ఎస్ ని ఓడించాలని ఎంఎల్ పి ఐ (రెడ్ ఫ్లాగ్) డిమాండ్ చేస్తుంది. ఈ మేరకు సోమవారం జనగామలో జిల్లా ప్రథమ మహాసభ నిర్వహించారు. ఈ సభలో ఏపీ రాష్ట్ర కార్యదర్శి మరీదు ప్రసాద్ బాబు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి సత్య వర్ధన్, రాష్ట్ర ఎన్నికల విభాగం కార్యదర్శి డి రాజేష్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో బిజెపి, బీఆర్ఎస్ చేసిన వాగ్దానాలన్నీ విస్మరించాయని విమర్శించారు. మళ్ళీ అధికారంలోకి వచ్చేందుకు కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికల కోసం, ఓట్ల కోసం తామే నీతిమంతులమని చెబుతూ ఎన్నికల ముందుకు వస్తున్నారని ఆ రెండు పార్టీలను తూర్పార పట్టారు. ఎన్నికలు ముగిసాక బోడి మల్లయ్య చందంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఎప్పటికైనా ప్రజలు వాస్తవాలు గ్రహించి ప్రజల పక్షాన, ప్రజల కోసం, పోరాడే పార్టీలని, నాయకులని గెలిపించాలని సూచించారు. మతోన్మాద పార్టీ బిజెపిని ఓడించాలని, కుటుంబ పాలన చేస్తున్న బిఆర్ఎస్ ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. దేశంలో గతంలో ఎన్నడూ లేని విధంగా మత, కుల ఉన్మాదాల్ని పెచ్చరిల్లేలా చేసిందని కేంద్ర ప్రభుత్వ బిజెపిని విమర్శించారు. రాష్ట్రంలో తెలంగాణ సాధన అమరవీరుల కుటుంబాలని అవహేళన చేస్తూ, అమరుల త్యాగాలని అణగదొక్కుతున్న బిఆర్ఎస్ ను ఓడించాలని కోరారు. ప్రశ్నించే గొంతుల్ని ఇరు పార్టీలు కేసులు పెట్టి బెయిల్ రాకుండా జైల్లో మగ్గేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది కవులు, కళాకారులని కొలు ఇచ్చి, పదవులు ఇచ్చి నోరు మూయించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పటికైనా అమరుల త్యాగాలతో సాధించుకున్న తెలంగాణని, ప్రజాస్వామ్యకి తెలంగాణ కోసం రెడ్ ఫ్లాగ్ పాటుపడుతుందన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య వాతావరణం కోసం బహుజన, లెఫ్ట్ పార్టీలను, వారి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

### నూతన కమిటీ ఎన్నిక:

జనగామ జిల్లాకు నూతనంగా కమిటీ జిల్లా కార్యదర్శిగా మాన్యపు భుజెందర్, కమిటీ సభ్యులుగా రుద్రంగి సుధ, తూర్పాటి సారయ్య, బొడ్డు సరిత, సురేష్, రాజు, రంజిత్ లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో వివిధ జిల్లాల కార్యదర్శులు వి. భాస్కర్(ఖమ్మం), ఎస్. భాస్కర్ (హన్మకొండ), అంజన్న(మేడ్చల్), శశిధర్(వరంగల్), ఎంబి చారి (నల్గొండ) పాల్గొన్నారు.

## సిరులు కురిపిస్తున్న జననీ సీడ్స్ వారి పత్తి విత్తనాలు




**జనగామ అక్టోబర్ 16 (ప్రజామంటలు):** జనగామ జిల్లా లింగాల ఘనపురం మండలంలోని రెడ్డి పురం గ్రామంలో గాదెబాల సౌరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో జననీ సీడ్స్ వారి సర్కార్ బిజీ2 పత్తి విత్తన ప్రదర్శన క్షేత్రాన్ని నిర్వహించారు. తన 6 ఎకరాలలో వేసిన పత్తి వెరైటీ సర్కార్ బిజీ2 పత్తి ప్రదర్శన కే క్షేత్రాన్ని వివిధ గ్రామాల నుంచి 500 మంది రైతులు సందర్శించారు.సర్కార్ పత్తి పంటను చూసిన రైతులు చాలా బాగుందని చెట్టుకు 80 నుండి 90 కాయలు వరకు ఉన్నాయి అని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో జననీ సీడ్స్ కంపెనీ జోనల్ మేనేజర్ పూల శివ కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు సర్కార్ బిజీ విత్తనం కాయ సైజు లావుగా ఉంటుందని, ఎటువంటి బెట్ట పరిస్థితులను అయినా తట్టుకుంటుందని.రానున్న కాలంలో రైతులు జననీ సీడ్స్ వారి సర్కార్ విత్తనాలు వాడి అధిక దిగుబడులు పొందగలరని రైతులకు చెప్పారు.మా జననీ సీడ్స్ కంపెనీలో మరో రెండు రకాలు ఆకాష్ బిజీ11, జైకిసాన్ బిజీ 11విత్తనాలు కూడా ఎంతో మేలు చేసే రకాలని రైతులకు వివరించారు.సర్కార్ బిజీ పంటను చూసిన రైతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కంపెనీ డిస్ట్రిబ్యూటర్స్ సుదర్శన్ ఫెర్టిలైజర్స్ డిపో వేణు,ప్రవీణ్ రెడ్డి,ఆర్ఎం వాస శంకర్రావు మరియు కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిజెపి నుండి కెసిఆర్ సమక్షంలో భారీగా చేరికలు



**జనగామ అక్టోబర్ 16 (ప్రజామంటలు):** జనగామ నియోజకవర్గ సభ జిల్లా కేంద్రంలో సోమవారం సిఎం కెసిఆర్ పాల్గొన్న ప్రజా ఆశీర్వాదసభలో జనగామ నియోజకవర్గంలోని కాంగ్రెస్, బిజెపి నాయకులు బిఆర్ఎస్ లో భారీగా చేశారు. తెలంగాణ పిసిసి తొలి ప్రెసిడెంట్, మాజీ మంత్రి, కాంగ్రెస్ సినీయర్ నాయకులు పొన్నాల లక్ష్మయ్య తన అనుచరులకు కెసిఆర్ గులాబీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే డాక్టర్ రాజమౌళి, ధర్మపురి శ్రీనివాస్, ఎం.డి.మాజీద్, అలాగే మాజీ మున్సిపల్ చైర్మన్, బిజెపి కౌన్సిలర్ గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, బిజెపి కౌన్సిలర్ బొట్ల పెద్ద శ్రీనివాస్ తదితరులు బిఆర్ఎస్ లో చేరారు.

# తెలంగాణలో ప్రభుత్వం ఓ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మారింది

### కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్





**జమ్మికుంట అక్టోబర్ 16 (ప్రజామంటలు):** తెలంగాణ మొత్తం అవినీతి మయం అయిందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ నిప్పులు చెరిగారు. కల్వకుంట్ల కుటుంబ అవినీతి ఢిల్లీ వరకు చేరిందని అన్నారు. సోమవారం హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని జమ్మికుంటలో జనగర్జన పేరిట జరిగిన బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ కుటుంబ అవినీతిపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్నదని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ ఒక్కరే ఉద్యమించలేదని, యావత్ తెలంగాణ ప్రజల ఉద్యమానికి బీజేపీ అండగా నిలిచిందని చెప్పారు. ఏళ్లలో ఏం 10 యేండ్ల లో ఎం వెలగబెట్టారు?..ఒక్క చాన్స్ ఇవ్వాలంటున్నరు 1984లో బీజేపీ రెండు లోక్‌సభ స్థానాలతో తన ప్రస్థానాన్ని ప్రారంభిస్తే, అందులో ఒకటి తెలంగాణ నుండి వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. రాణి రుద్రమ, కొమురం భీమ్ వంటి ఎందరో వీరులనుకన్న చరిత్ర తెలంగాణకు ఉందన్నారు. వాజ్‌పేయి ప్రధానిగా ఉన్న కాలంలో దేశంలో మూడు కొత్త రాష్ట్రాలు ఏర్పాటు చేస్తే, ఆయా రాష్ట్రాల్లో అభివృద్ధి జరుగుతున్నదని, మరి తెలంగాణలో ఎందుకు జరగడం లేదని ప్రశ్నించారు. బీజేపీ సారథ్యంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తున్నదని చెప్పారు. తెలంగాణ అభివృద్ధికి తమ పార్టీ కట్టుబడి ఉందన్నారు. గుజరాత్‌లో రెండున్నర దశాబ్దాలకు పైగా బీజేపీ అధికారంలో ఉందని, అందుకే ఆ రాష్ట్రం అభివృద్ధికి రోల్ మోడల్‌గా నిలిచిందని తెలిపారు. ప్రధాని మోదీ నేతృత్వంలో దేశం అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతుంటే, గడచిన పదేళ్లలో తెలంగాణ ఎందుకు అభివృద్ధి చెందలేదో చెప్పాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఆయన నిలదీశారత్రమే జరుగుతున్నదని విమర్శించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులే అధికారం చెలాయిస్తున్నారని ఆరోపించారు. అధికారం లేకుండా కేసీఆర్ ఉండలేరని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అంటే లీకేజీల ప్రభుత్వంగా మారిపోయిందని మండి పడ్డారు. గతంలో అనేకమార్లు ఆ పార్టీ ఇచ్చిన వాగ్దానాలేవి నెరవేరలేదన్నారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే ఈటల రాజేందర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ముఖ్య నాయకులు, వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్, డిజిటల్ ప్లెక్సీ షాప్ యజమానులు

### ఎన్నికల ముద్రణలు, ప్రింట్ వివరాలు సమర్పించాలి

### జిల్లా సహాయ ఎన్నికల అధికారిని సుహాసిని



**జనగామ అక్టోబర్ 16 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల ఛాంబర్ లో జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ డిజిటల్ ప్లెక్సీ షాపు యజమానులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ శాసనసభ ఎన్నికలు 2023 సందర్భంగా జిల్లాలు వివిధ పార్టీలకు సంబంధించిన ముద్రణలు, ప్రచార సామాగ్రి ప్రింటింగ్ ప్లెక్సీలు, హెూర్డింగ్స్, కరపత్రాలు, తదితర ఏదైనా వారి యొక్క ప్రింటింగ్ ప్రెస్ ప్లెక్సీ షాపులలో ముద్రించి ఉన్నాయెడల పూర్తి సమాచారం అట్టి బిల్లులను జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో సమర్పించాలని ఆమె ఆదేశించారు. ఎన్నికల నిబంధనల మేరకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశాల ప్రకారం ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికల నిర్వహణకు సంబంధించి ముద్రణ వివరాలు బిల్లులతో సహా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. లేనియెడల ప్రభుత్వ (ఎన్నికల) నిబంధనల ప్రకారము చర్యలు తీసుకోబడునని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్నా పరశ రాములు, ప్రింటింగ్ ప్రెస్ యజమానులు డిపిఆర్ఓ రాజేంద్ర ప్రసాద్, ఇమాముద్దీన్, లెనిన్, తదితరులు పాల్గొన్నారు.

prajamantalau daily pages (17-10)_times of varha main (13-2).qxd 10/17/2023 1:00 AM Page 7



# బిజెపికి యువకుల రాజీనామా బిఆర్ఎస్‌లో చేరిక..

**హుజురాబాద్ అక్టోబర్ 16 (ప్రజామంటలు):** హుజురాబాద్ ఎమ్మెల్యే బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ ముఖ్య అనుచరులు సోమవారం బిజెపికి రాజీనామా చేసి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ లో చేరారు. హుజురాబాద్ సిటీ సెంట్రల్ హాల్లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి వారికి గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కేంద్ర హోం శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ సభ జరిగిన అనంతరమే ఈ సంఘటన జరగడం హుజురాబాద్ బిజెపి పార్టీకి షాక్ తగిలిందని చెప్పవచ్చు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ లో చేరిన జువ్వాజి కుమారస్వామి జానీ అఖిల్ తదితరుల మాట్లాడుతూ.... గత 7 సార్లు హుజురాబాద్ లో ఈటల గెలుపుకు కష్టపడినా కూడా తమకు తగిన గుర్తింపులేదని అన్నారు. విద్యార్థి దశనుంచే ఈటెల వెంట ఉన్నప్పటికీ తమను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరామన్నారు. యువ నాయకుడు ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీగా పదవి బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి నియోజకవర్గంలో చేసే వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే తమని టీఆర్ఎస్ పార్టీలో చేరడానికి కారణమయ్యా యన్నారు. యువకులు ఎదగాలంటే యువ నాయకుడు అవసరమని, కౌశిక్ రెడ్డి యువ నాయకుడు కాబట్టి యువకులందరికీ అవకాశాలు కల్పిస్తారని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం తాను శ్రమిస్తున్నానని సీఎం కేసీఆర్ అండతో మరింత అభివృద్ధి చేయడం జరుగుతుం దన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను చూసి యువకులు పార్టీలోకి రావడం అభినందించదగ్గ విషయమన్నారు. రాబోయే ఎన్నికల్లో గులాబీ జెండా హుజురాబాద్ లో ఎగురుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్, జమ్మికుంట జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్, దేశిని కోటి, చుక్కా రంజిత్ కుమార్, జవ్వాజి కుమారస్వామి, యాద్గా అరవింద్, రాపర్తి అఖిల్, పొన్నాల అనిల్, ఎండి జానీ, విజయగిరి రాకేష్, కనుకుల రాజూ, గోనె రాజు, ప్రవీణ్, వీరస్వామి బ్రహ్మం, మహమ్మద్ పాషా, మహ్మద్ అసిఫ్ శ్రీకాంత్, బన్నీ, వంశీ తదితరులు పాల్గొన్నారు.



# నాకు అంతగా సెలక్షన్ రాదు

## ఇంకా చెప్పాలంటే, నా బట్టలు కూడా నమ్రతనే షాపింగ్ చేస్తుంది

మహేష్ బాబు, అతని భార్య నమ్రత ఇద్దరూ ఎప్పుడైనా ఒకేసారి మీడియా ముందుకు రావటం మొదటి సారిగా ఈరోజు జరిగింది. జూబిలీ హిల్స్ లోని తమ స్నేహితుల డిజైనర్ షాప్ ఓపెన్ చెయ్యడానికి ఇద్దరూ కలిసి రావటం ఇదే మొదటి సారి. ఆ విషయం స్వయంగా మహేష్ బాబు చెప్పారు. నేను ఈరోజు మహేష్ ని కూడా రమ్మని చెప్పి అతన్ని కూడా ఇలా ఈ ఫంక్షన్ కి ఈరోజు తీసుకు వచ్చాను అని చెప్పారు నమ్రత. ఈ సంర్భంగా మాట్లాడుతూ నమ్రత కి ఎప్పుడైనా మీరు ఏమైనా బట్టలు కొన్నారా అంటే, మహేష్ బాబు ఏమని సమాధానం ఇస్తారో అందరూ ఆతృతగా ఎదురు చూస్తుంటే, అతను షాకింగ్ సమాధానం ఇచ్చారు. “లేదు, నేను ఎప్పుడూ కొనలేదు. ఎందుకంటే నాకు అంతగా సెలక్షన్ రాదు. ఇంకా చెప్పాలంటే, నా బట్టలు కూడా నమ్రత నే షాపింగ్ చేస్తుంది. నేను చెయ్యను అన్నీ తనే చూస్తుంది,” అని చెప్పారు మహేష్ బాబు. అయితే ఇదేమి తన బ్రాండింగ్ లో పార్టు కాదని, కేవలం స్నేహితుల కోసం ఈ షాపు ఓపెనింగ్ కి వచ్చామని చెప్పారు. ఇక సినిమా విషయం చెప్పాలంటే మహేష్ బాబు ‘గుంటూరు కారం’ షూటింగ్ లో బిజీగా వున్నారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా సంక్రాంతికి విడుదలవుతుంది. ఇందులో శ్రీలీల, మీనాక్షి చౌదరి కథానాయకులు, ప్రకాష్ రాజ, రమ్య కృష్ణ, రావు రమేష్, మురళి శర్మ, బ్రహ్మాజీ మున్నగు వారు నటిస్తున్నారు.



# అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

**భీమదేవరపల్లి అక్టోబర్ 16 (ప్రజామంటలు):** కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో భద్రకాళీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో రెండవ రోజు భద్రకాళి అమ్మవారు అన్నపూర్ణా దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు చండీ పారాయణము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓ కిషన్ రావు, దేవాలయ ఉప ప్రధాన అర్చకులు రాజయ్య, ముఖ్య అర్చకులు సదానందం, రాంబాబు, అర్చకులు శ్రీకాంత్, రమేష్, వీరభద్రయ్య, వినయ్ శర్మ, శరత్ చంద్ర, శివకుమార్ సిబ్బంది రవీందర్, శ్రీధర్, సందీప్, రాజు, బిక్షపతి భక్తులు పాల్గొన్నారు.



# ఎన్నికల నోడల్ అధికారులకు శిక్షణ తరగతులు



**జనగామ అక్టోబర్ 16 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అధ్యక్షతన ఎన్నికల నోడల్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల విధులకు సంబంధించి ప్రత్యేక నోడల్ అధికారులు నియమించి ఇప్పటికే పలు అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికలలో పోటీ చేయు వివిధ పార్టీలకు సంబంధించి అభ్యర్థులు ప్రచార అనుమతుల కోసం ఎన్నికల సంఘం ఐటి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా వివిధ యాప్లను ప్రవేశపెట్టిదని, ఆ యాప్లపై ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సంబంధిత ట్రైనింగ్ నోడల్ ఆఫీసర్ను ఆదేశించారు. అనంతరం జిల్లాలోని పాలకుర్తి, జనగామ, స్టేషన్ ఘన్ పూర్, రిటర్నింగ్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామాలలో పోలింగ్ బూతుల పరిశీలన చేసి కావాల్సిన అన్ని మౌలిక వసతులు కల్పించాలని అట్టి నివేదికను వెంటనే తనకు సమర్పించాలని ఆదేశించారు. ఎన్నికల విధులకు సంబంధించి ప్రతి పనిని పారదర్శకంగా వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ ఎన్నికల అధికారిని సుహాసిని, ఎన్నికల నోడల్ అధికారులు, సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అందానికే అసూయ పుట్టేలా..

# మృణాళ్ సోయగం



ఇప్పుడు కుర్రకారు జపం చేస్తున్న పేరేదైనా ఉందా..? అంటే ఒక్క క్షణం ఆలోచించకుండా చెప్పే పేరు మృణాళ్‌ఠాకూర్. ఈ మరాఠీ ముద్దుగుమ్మ లవ్ సోనియా సినిమాతో సూపర్ పాపులారిటీ తెచ్చుకుంది. 2022లో సీతారామం చిత్రంలో సీతామహాలక్ష్మి (ప్రిన్సెస్ నూర్ జహాన్) పాత్రకు ప్రాణం పోసి.. తెలుగులో కూడా కోట్లాది మంది అభిమానుల ను సంపాదించు కుంది. ట్రెండీ డ్రెస్‌లోనైనా, చీరకట్టులోనైనా మృణాళ్ ఠాకూర్ సోయగానికి ఫిదా అవ్వాల్సిందే. సోషల్ మీడియాలో చురుకుగా ఉండే ఈ వన్ ఆఫ్ ది లీడింగ్ బ్యూటీ తాజాగా బ్లాక్ ఔట్‌ఫిట్‌లో అదరగొట్టేసింది. మృణాళ్ తారక దిగొస్తుందా..? అన్నట్టుగా క్యారవాన్ నుంచి బ్లాక్ కాస్ట్యూమ్స్‌లో నడుచుకుంటూ వస్తున్న విజువల్స్ ఇప్పుడు నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి. మృణాళ్ ఠాకూర్ ప్రస్తుతం కామెడీ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న హిందీ మూవీ. పరేశ్ రావల్, అభిమన్యు దస్సానీ ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీ అక్టోబర్ 17న గ్రాండ్‌గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా ఇలా దర్శనమిచ్చింది మృణాళ్ ఠాకూర్.

# నేను చేస్తున్న వీడియోలు ఎవరినీ ఉద్దేశించినవి కావు

## పెళ్లి తర్వాత బాలీవుడ్ బ్యూటీ సోనమ్ కాస్త స్లో

పెళ్లి తర్వాత హీరోయిన్గా కాస్త స్లో అయ్యారు బాలీవుడ్ బ్యూటీ సోనమ్ కపూర్ ఒండేళ్ల గ్యాప్ తర్వాత ఆమె ‘బ్లైండ్’ అనే సినిమాలో నటించింది. ఆ చిత్రం ఈ ఏడాది జూలైలో విడుదలైంది. అప్పుడప్పుడు తనపై విమర్శలు వస్తుంటాయి. వాటిపై ధీటుగా స్పందిస్తుంటారు సోనమ్. తాజాగా ఆమె ఓ యూట్యూబర్‌కు నోటీసులు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. తన కుటుంబం గురించి హాస్యాస్పదమైన వ్యాఖ్యలు చేసినందుకు ఓ యూట్యూబర్‌కు ఆమె నోటీసులు పంపారు. సోనమ్ కపూర్ ఆమె భర్త ఆనంద్ అహూజా కాస్ట్యూమ్స్ బ్రాండ్ల గురించి రాగిణి అనే యూట్యూబర్ ఓ వీడియో చేశారు. అందులో ఆ దంపతుల గురించి ఆమె కామెడీగా మాట్లాడారు. ఇది సోనమ్ దాకా చేరడంతో వెంటనే సదరు యూట్యూబర్‌కు లీగల్ నోటీసులు పంపారు. ఈ మొత్తం విషయంపై యూట్యూబర్ వివరణ ఇచ్చింది. “నా వీడియో కింద ఎప్పుడూ ఒక నోట్ ఉంటుంది. ‘నేను చేస్తున్న వీడియోలు ఎవరినీ ఉద్దేశించినవి కావు. నాకు ఎవరిపై ద్వేషం ఉండదు. ఇది కేవలం వినోదం కోసం మాత్రమే’ అని ఆ నోట్లో ఉంటుంది” అని రాగిణి అన్నారు. సోనమ్ పంపిన లీగల్ నోటీసును కూడా ఆమె తన ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు. ఈ వ్యవహారంపై నెటిజన్లు సోనమ్ కపూర్‌ను ట్రోల్ చేస్తున్నారు. ‘కేవలం 7 వేల మంది సబ్‌స్క్రైబర్లు ఉన్న యూట్యూబర్ వినోదం కోసం వీడియో చే?స ఇలా చేస్తారా? ఎంటర్‌టైనమెంట్ రంగంలో ఇలాంటివి కామన. దీనిని సీరియస్‌గా తీసుకోవడం కరెక్ట్ కాదు’ అంటూ విమర్శిస్తున్నారు. మరో నెటిజన ‘పెద్ద షోల్లో ఎలాంటి కామెంట్స్ చేసినా నవ్వుతారు. ఇలాంటి వాళ్లకు మాత్రం నోటీసులు పంపుతారా’ అని ప్రశ్నిస్తున్నారు. ఈ ఇష్యూ తర్వాత రాగిణి ఛానల్ ఉన్న 7 వేల మంది సబ్ స్క్రిప్షన్ ఒక్కసారిగా 37 వేలకు పెరిగింది.



# ‘సైంధవ్’ ఎప్పటికీ గుర్తుండిపోతుంది

వెంకటేష్ నటించిన ‘సైంధవ్’ టీజర్ ఈరోజు విడుదలైంది. దీనికి శైలేష్ కొలను దర్శకుడు, వెంకట్ బోయినపల్లి నిర్మాత. ఇది వెంకటేష్ కి 75వ సినిమా. అందుకనే ఈ సినిమా ఒక ప్రతిష్టాత్మకంగా నిర్మించారు అని అర్థం అవుతోంది. ఇందులో వెంకటేష్ తో పాటు, శ్రద్ధా శ్రీనాథ్, ఆర్య, నవాజుద్దీన్ సిద్ధిఖీ, రుహానీ శర్మ కీలకపాత్రలో నటిస్తున్నారు. ఈరోజు విడుదలైన టీజర్ చాలా ఆసక్తికరంగా వుంది. ఈ టీజర్ లో ఈ సినిమా కథని కొంత వరకు చెప్పగలిగారు అని తెలుస్తోంది. నవాజుద్దీన్ సిద్ధిఖీ మాదక ద్రవ్యాలు సరఫరా చేయడమే కాకుండా, చిన్న పిల్లలకి శిక్షణ ఇచ్చి వాళ్ళని సంఘ వ్యతిరేక శక్తులుగా కూడా తయారు చేస్తూ ఉంటాడు. ఆలా చేస్తున్న ఈ ముఠాని అడ్డుకునేందుకు వెంకటేష్ రంగంలోకి దిగు తాడు అని అర్థం అవుతోంది. అంతే కాకుండా ఈ సినిమా నేపథ్యం చిన్న పిల్లలతో కూడి ఉండటం, వెంకటేష్ కుమార్తె కూడా ఉండటం, ఇందులో భావోద్వేగాలకు కూడా చాలా ప్రాముఖ్యం ఇచ్చినట్టుగా తెలుస్తోంది. ఈ టీజర్ లాంచ్ ఈవెంట్ లో వెంకటేష్ మాట్లాడుతూ చాలా కాలం తరువాత



తను ఒక సినిమాతో వస్తున్నాను అని, ఇది ఒక మంచి సినిమా అని చెప్పాడు. దర్శకుడు శైలేష్ కథ చెప్పగానే, ఇది కొంచెం వైవిధ్యం తో ఉండటం వలన, వెంటనే ఒకే చెప్పేసాను అని చెప్పారు వెంకటేష్. తన సినిమాలు ‘చంటి’, ‘కలిసుందాం రా’, ‘లక్ష్మి’ అవన్నీ సంక్రాంతి పండగకి విడుదలయ్యి పెద్ద విజయం సాధించాయని, ఇప్పుడు మళ్ళీ ‘సైంధవ్’ తో సంక్రాంతికి వస్తున్నాను అని చెప్పారు. అలాగే తన మొదటి సినిమా నుండి ఇప్పుడు 75వ సినిమా వరకు ఆదరిస్తున్న తన అభిమానులకు కృతజ్ఞతలు చెప్పారు. ఈ సినిమా చాలా బాగుంటుంది అని, పండగకి అందరూ ఈ సినిమా చూసి ఎంజాయ్ చేస్తారని, చాలా సంవత్సరాల తరువాత ఒక యాక్షన్, భావోద్వేగాలు కల సినిమా చేస్తున్నాను అని, ఇది అందరికీ నచుతుంది అని అనుకుంటున్నాను అని చెప్పారు వెంకటేష్. ఈ సినిమా ముందుగా డిసెంబర్ 22న విడుదల చెయ్యాలని అనుకున్నారు, ప్రభాస్ నటించిన ‘సలార్’ వస్తుండటంతో ఈ సినిమాని సంక్రాంతికి అంటే జనవరి 13న విడుదల చేస్తున్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com